RNI No. APTEL/2012/53127

TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 15 | సంచిక: 376 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్, కరీంనగర్ | శనివారం 11-4-2026 | పేజీలు: 8 | వెల: రూ. 2.00

తెలంగాణ వాణి

TELANGANA VANI TELUGU DAILY

R N I No. APTEL/2012/53127

The Voice of Telangana

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292



# రౌడీషీటర్లకు డ్రగ్స్ పాజిటివ్

## - పోలీస్ అధికారులు షాక్

**హైదరాబాద్** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో రెగ్యూలర్ గా హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాలు తనిఖీలు జరుగుతున్నాయి. హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా పోలీసులు ఒక భారీ ఆపరేషన్ చేపట్టారు. సిటీ వ్యాప్తంగా ఉన్న రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచిన పోలీసులు, వారిలో డ్రగ్స్ అలవాట్లు ఏ మేరకు ఉన్నాయో తెలుసుకునేందుకు ప్రత్యేకంగా డ్రగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ తనిఖీలు నగరంలోని నేరస్తులకు వణుకు పుట్టిస్తున్నాయి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నగరం మొత్తం మీద సుమారు 1300 మంది రౌడీ షీటర్లను గుర్తించారు. వీరిలో ప్రాథమిక దశలో 250 మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా, దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. డ్రగ్స్ పరీక్షలు జరిపిన 250 మందిలో ఏకంగా 190 మందికి డ్రగ్స్ పాజిటివ్‌గా తేలడం కలకలం రేపుతోంది. అంటే దాదాపు 75 శాతం మంది రౌడీ షీటర్లు మత్తు పదార్థాలకు బానిసలయ్యారని స్పష్టమైంది.వీరిలో అత్యధిక శాతం మంది గంజాయికి అలవాటు పడినట్లు పోలీసులు గుర్తించారు. రౌడీ షీటర్లు మత్తులో ఉండి తీవ్రమైన నేరాలకు పాల్పడే అవకాశం ఉండటంతో పోలీసులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. వీరికి గంజాయి ఎక్కడి నుండి సరఫరా అవుతోంది? దీని వెనుక ఉన్న ప్రధాన నెట్‌వర్క్ ఏమిటి? వీరు డ్రగ్స్, గంజాయి ఎక్కడెక్కడ విక్రయిస్తున్నారు అనే కోణంలో పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టారు. ఈ స్పెషల్ డ్రైవ్ టాస్క్ ఫోర్స్, హెచ్-న్యూ విభాగాల సీనియర్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించినట్టుగా నగర పోలీసులు తెలిపారు.

మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పించడం, రీహాబిలిటేషన్ చర్యలను ప్రోత్సహించడంతో పాటు, చట్టాలను కఠినంగా అమలు చేయడంలో తమ నిబద్ధతను మరోసారి పునరుద్ఘాటించామని హైదరాబాద్ నగర పోలీసులు తెలిపారు. ఇదిలాఉంటే, రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు వినియోగించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో ఆదేశించారు.

# అన్నా.. దేవుడే నన్ను పంపిండు





## కేసీఆర్ వద్ద జీవన్ రెడ్డి భావోద్వేగం

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో మరో భారీ మలుపు చోటుచేసుకుంది. దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకగా ఉండి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన మాజీ మంత్రి, సీనియర్ నేత ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ గూటికి చేరుతున్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కేసీఆర్‌ను కలిసిన సమయంలో జీవన్ రెడ్డి తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తెలంగాణకు నష్టం జరుగుతున్న ఈ క్లిష్ట సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది అన్నా అందుకే దేవుడే నన్ను మీ దగ్గరికి పంపిండు అంటూ తన మనసులోని మాటను పంచుకున్నారు. చాలా ఏళ్ల విరామం తర్వాత మళ్లీ పాత మిత్రుడితో కలిసి ప్రయాణించే అవకాశం రావడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గతంలో 2014లోనే కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం వచ్చినప్పటికీ, కొన్ని కారణాల వల్ల అది సాధ్యపడలేదని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. జీవన్ రెడ్డి రాకతో ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో సందడి నెలకొంది. తన పాత మిత్రుడిని కేసీఆర్ ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించారు. ఆయనను హృదయపూర్వకంగా ఆలింగనం చేసుకుని, పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. అనంతరం ఇద్దరు నేతలు కాసేపు ఇష్టాగోష్టిగా మాట్లాడుకున్నారు. జగిత్యాల రాజకీయాలతో పాటు రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులపై

2లో..

# ప్రతి జిల్లాలో కీమోథెరపీ సెంటర్

## - మంత్రి దామోదర రాజనర్సింహ్మ సంచలన ప్రకటన



**హైదరాబాద్** తెలంగాణలో వైద్యారోగ్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంటుంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యవసర వైద్యం ప్రాణవాయువు వంటిదని ఆపద కాలంలో హైదరాబాద్‌కు పరుగులు తీసే అవసరం లేకుండా జిల్లా కేంద్రాల్లోనే అత్యాధునిక చికిత్స అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా పర్యటనలో భాగంగా ఆయన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ఆవరణలో రూ. 23.75 కోట్ల వ్యయంతో నిర్మించిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌ను, అలాగే తెలకపల్లిలో

2లో..

# యూపీఐకి పదేళ్లు

## - లావాదేవీల్లో 12,000 రెట్ల అసాధారణ వృద్ధి




**న్యూఢిల్లీ** భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ఏప్రిల్ 11తో పదేళ్లు పూర్తి చేసుకోనుంది. ఈ దశాబ్ద కాలంలో లావాదేవీల పరిమాణంలో 12,000 రెట్లు, విలువ పరంగా 4,000 రెట్లకు పైగా అసాధారణ వృద్ధిని నమోదు చేసి సరికొత్త చరిత్ర సృష్టించింది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో కేవలం 1.78 కోట్ల లావాదేవీలతో (విలువ రూ. 6,952 కోట్లు) మొదలైన యూపీఐ ప్రస్థానం.. 2025-26 నాటికి 21,898 కోట్ల లావాదేవీలకు (విలువ దాదాపు రూ. 285 లక్షల కోట్లు) చేరింది. ముఖ్యంగా కరోనా మహమ్మారి తర్వాత డిజిటల్ చెల్లింపుల వినియోగం విపరీతంగా పెరగడంతో యూపీఐ వృద్ధి అమాంతం పెరిగింది. మర్చంట్ క్యూఆర్ కోడ్‌లు, పాయింట్ ఆఫ్ సేల్ టెర్మినల్స్ సంఖ్య కూడా భారీగా పెరిగింది. ఇటీవల మార్చి 2026లో యూపీఐ తన ఆల్ టైమ్ రికార్డును నమోదు చేసింది. ఆ నెలలో ఏకంగా 22.64 బిలియన్ల లావాదేవీలు జరిగాయి. యూపీఐ ప్రారంభమైనప్పటి నుంచి ఒకే నెలలో ఇన్ని లావాదేవీలు జరగడం ఇదే తొలిసారి. గతేడాది మార్చితో పోలిస్తే ఇది 24 శాతం అధికం. ప్రస్తుతం ఒక నెలలో జరుగుతున్న యూపీఐ లావాదేవీల విలువ (సుమారు రూ. 28 లక్షల కోట్లు) దేశంలో చలామణిలో ఉన్న మొత్తం కరెన్సీలో దాదాపు 70 శాతానికి సమానంగా ఉండటం గమనార్హం. ఇది నగదుకు ప్రత్యామ్నాయంగా డిజిటల్ చెల్లింపులు ఎంత బలంగా మారాయో స్పష్టం చేస్తోంది.



# బెంగాల్‌లో బీజేపీ హామీల వర్షం

- మేనిఫెస్టోను ఉచితాలతో నింపేసిన బీజేపీ
- మహిళలు, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు
- పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారికి రూ.15 వేలు

**కోల్కతా** పశ్చిమ్ బెంగాల్‌లో ఈసారి ఎలాగైనా అధికారం దక్కించుకోవాలనే కృతనిశ్చయంతో ఉన్న బీజేపీ ఏ అవకాశాన్ని వదులుకోరాదని భావిస్తోంది. ఇందులో భాగంగానే మహిళలు, రైతులు, యువతే లక్ష్యంగా ఆ పార్టీ మేనిఫెస్టోను ప్రకటించింది. ఉచితాలకు తాము వ్యతిరేకమని చెప్పుకునే కమలనాథులు బెంగాల్‌లో మాత్రం అందుకు భిన్నంగా హామీలను గుప్పించడం గమనార్హం. బీజేపీ కూడా ఉచిత పథకాలనే నమ్ముకున్నట్టు మేనిఫెస్టో హామీలను చూస్తే అర్థమవుతుంది. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల కోసం శుక్రవారం బీజేపీ 'సంకల్ప పత్రం' పేరుతో మేనిఫెస్టోను విడుదల చేసింది. పశ్చిమ్ బెంగాల్‌లోని మొత్తం 294 స్థానాలకు ఏప్రిల్ 23, 29 రెండు దశల్లో పోలింగ్ జరగనున్న సంగతి తెలిసిందే.తాము అధికారంలోకి వస్తే ఆరు నెలల్లోనే యూనిఫామ్ సివిల్ కోడ్ (యూసీసీ) అమలు, మహిళలకు నెలకు రూ.3,000 ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చింది. 'బంగారు బెంగాల్' నిర్మాణానికి ఈ మేనిఫెస్టోను రోడ్‌మ్యాప్‌గా కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభివర్ణించారు. అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)పై ఈ సందర్భంగా అమిత్ షా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 15 ఏళ్ల టీఎంసీ పాలన బెంగాలీలకు ఓ పీడకలను మిగిల్చిందని దుయ్యబట్టారు. ఇక, బెంగాల్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియలో 90 లక్షల ఓట్లను తొలగించడం గమనార్హం."బీజేపీ సంకల్ప పత్రం రైతులు, యువత, మహిళలకు మార్గనిర్దేశం చేస్తూ వారికి కొత్త దిశను చూపిస్తుంది. బెంగాల్ సంస్కృతి పట్ల గర్వపడే ప్రతి పౌరుడికి ఇది నూతన ఆశను అందిస్తుంది సోనార్ బంగ్లా సృష్టికి ఒక రోడ్‌మ్యాప్‌గా పనిచేస్తుంది" అని షా అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంక్షేమ నమూనాని బెంగాల్‌కు బీజేపీ ప్రభుత్వం తీసుకువస్తుందని, కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ పూర్తి జవాబుదారీతనంతో అమలు జరిగేలా చూస్తుందని ఆయన అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంభనను బలోపేతం చేసేలా వారికి నెలకు రూ.3,000 ఆర్థిక సాయం, పోలీస్, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. అలాగే, మహిళలకు ఆర్థిక సాధికారికత కల్పించేందుకు 75 లక్షల 'లక్‌పతి దీదీల'ను సృష్టించాలని బీజేపీ

2లో..

# డీల్ కుదరకపోతే దాడులే

## - ఇరాన్‌కు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక



**న్యూయార్క్** పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇస్లామాబాద్ వేదికగా అమెరికా, ఇరాన్‌ల మధ్య ప్రత్యక్ష చర్చలు జరగనున్నాయి. ఈ చర్చలకు కొన్ని గంటల ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరోసారి బెదిరింపులకు దిగారు. ఒప్పందం కుదరకపోతే మరిన్ని దాడులు చేస్తామని ఆయన హెచ్చరించారు.

2లో..

# బృందావనంలో మృత్యు ఘోష



**మధుర** ఉత్తరప్రదేశ్‌లోని మధుర జిల్లాలో ఘోర పడవ ప్రమాదం జరిగింది. బృందావన్‌లోని కేశీఘాట్ వద్ద యమునా నదిలో యాత్రికులతో వెళుతున్న పడవ బోల్తా పడటంతో 10 మంది మృతి చెందారు. మరో 14 మందిని సహాయక బృందాలు సురక్షితంగా కాపాడాయి. గల్లంతైన

2లో..

# లొంగిపోయిన 42 మంది మావోయిస్టులు




**హైదరాబాద్** మావోయిస్టు రహిత రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు రాష్ట్ర పోలీసులు కీలక చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని మావోయిస్టులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు మేరకు ఇప్పటికే దేవ్ జీ, రాజిరెడ్డి సహా పలువురు కీలక నేతలు లొంగిపోయారు. తాజాగా.. మరోసారి భారీ స్థాయిలో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. 42 మంది మావోయిస్టులు ఇవాళ ఆయుధాలతో సహా డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. వీరిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ కేశాలు సైతం ఉన్నారు. భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి, 800 గ్రాముల బంగారు బిస్కెట్లతో పాటు సరెండర్ అయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లో కూంబింగ్ పెరగడంతో మావోయిస్టులు తెలంగాణ పోలీసులను ఆశ్రయించి లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఒక్కరు మాత్రమే తెలంగాణకు చెందివారు కాగా ఎక్కువమంది ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారేనని డీజీపీ తెలిపారు.

గత ఏడాదిన్నర కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు ఆయన వెల్లడించారు. లొంగిపోయిన వారికి పునరావాస ప్యాకేజీ కింద రూ.1.93 కోట్లు అందజేస్తున్నామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మావోయిస్టులకు ఆరోగ్య కార్డులు అందజేస్తామన్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన వాళ్లు మావోయిస్టు సెంట్రల్ కమిటీలో 11 మంది ఉండేవారని ఇప్పుడు ఇద్దరు మాత్రమే మిగిలారన్నారు స్టేట్ కమిటీలో తెలంగాణ వాళ్లు 24 మంది ఉండేవారని ఇప్పుడు ఇద్దరే ఉన్నారన్నారు. వాళ్లు కూడా లొంగిపోవాలని డీజీపీ పిలుపునిచ్చారు.తెలంగాణలో పీఎల్‌జీఏ ప్రభావం పూర్తిగా తగ్గిపోయిందని డీజీపీ స్పష్టం చేశారు. అడవుల్లో గడిపిన జీవితం కంటే, జనజీవన స్రవంతిలో

2లో..

## హిందూ సమ్మేళనానికి భారీగా తరలి రావాలి



**మల్లాపూర్ :** మల్లాపూర్ మండల కేంద్రం లో శుక్రవారం భరత మాత కూడలి వద్ద సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు పెద్ద ఎత్తున నిర్వహించే హిందూ సమ్మేళన కార్యక్రమం కు ప్రజలు భారీ సంఖ్య లో హాజరు కాగలరని మల్లాపూర్ మేజర్ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి మరియు ఉప సర్పంచ్ సోమ రెడ్డి సంయుక్తం గా గ్రామస్థులను ఆహ్వానించారు. మహిళలు మంగళ హారతులతో కార్యక్రమం కు రావాలని కోరారు.భారీ సంఖ్య లో మల్లాపూర్ ప్రజలు హాజరయి ఈ హిందూ సమ్మేళనం విజయవంతం చేయగలరని కోరారు.సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి ఎర్ర భూమయ్య ఎగ్యారపు వెంకటేశ్వర్లు కాసారాపు భూమ రెడ్డి కళ్లెం మహిపాల్ రెడ్డి నూతిపెల్లి రాజం వార్డు సభ్యులు ముష్కరి రమేష్ మాసీట్ల గంగ నర్సయ్య ముద్దం శ్రీధర్ సాంబారి శంకర్ గజ్జెటీ నర్సయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైశాఖీ వేడుకలకు రండి

**హైదరాబాద్** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ని 'వైశాఖీ' వేడుకలకు అమీర్పేట్ గురుద్వారా కమిటీ అహ్వానించింది. అమీర్పేట్ గురుద్వారా సాహెబ్ ఆధ్వర్యంలో వచ్చే వారం ఘనంగా నిర్వహించనున్న ఖల్సా సాజన దివస్ – వైశాఖీ వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ను గురుద్వారా ప్రతినిధులు అహ్వానించారు. వూడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను కేటీఆర్కు అందజేసారు.

## కాంగ్రెస్ నేతల భూకబ్జాపై బీఆర్ఎస్ పిర్యాదు

**హైదరాబాద్** రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయానికి మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీలు దాసోజు శ్రావణ్, వాణిదేవి,మాజీ ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, అంజయ్య , పట్నం నరేందర్ రెడ్డి చేరుకున్నారు. నాదర్గుల్ 373 ఎకరాల ప్రభుత్వ భూముల అన్యకాంతం విషయంపై అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి కి పిర్యాదు చేసారు. సర్వే నంబర్ 673 లో వున్న పోలాలను కాంగ్రెస్ పార్టీకి సంబంధిన మంత్రి బౌన్సర్లు గుండాలను అడ్డం పెట్టుకొని కబ్జాలు చేస్తున్నారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్ పరంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న కాంగ్రెస్ నేతలపై చర్యలు తీసుకోవాలి.

చుట్టూరా రేకులతో బార్కండ్లు నిర్మించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పిర్యాదు చేసారు. కోర్టులకు సంబంధించిన భూములలో రైతులకు సంబంధిన బోర్లను పగలకొట్టడం, వ్యవసాయం చేసుకొనే రైతులను కొట్టి బయటికి పంపడం కాంగ్రెస్ నాయకులు ఎలా చేస్తారు. ప్రభుత్వ భూములలో కాంగ్రెస్ నాయకులు అక్రమ షెడ్లు వేస్తుంటే అధికారుల చర్యలు ఉండవా...? స్థానిక ఆర్డీఓ కి పిర్యాదు చేస్తే కనీసం కట్టించుకోలేదు. కోట్ల రూపాయల ప్రభుత్వ భూములను కాపాడటానికి అధికారులు చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేసారు.

## లక్ష్యాలను అధిగమించి పాలసీల సేకరణ...

**– ఆళ్లగడ్డ భీమా కార్యాలయంలో సంబరాలు**

**ఆళ్లగడ్డ** ఆళ్లగడ్డ ఎల్ఐసి సాటిలైట్ బ్రాంచ్ కార్యాలయంలో శుక్రవారం లక్ష్యాలను అధిగమించి బీమా పాలసీలను సేకరించిన అభివృద్ధి అధికారులు, అఐఎం, ఏజెంట్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగాబ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను కడప డివిజనల్ ఆఫీసు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి 7 పిల్లర్లలో 8% అదనంగా లక్ష్యాలను చేరుకోవడం జరిగిందని అలాగే చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ ( అఐఎం) బడ్జెట్ కూడా 100 కి 110 శాతం పూర్తయింది అన్నారు. ఇందుకు గాను కృషిచేసిన ప్రతి ఒక్కరిని బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ పరిపాలన అధికారులు కరణం మురళీధర్ రావు, శివరాజు నాయక్ , కర్నూలు క్లియా డిప్యూటీ మేనేజర్ శ్రీదేవి, ఏజెంట్లు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులో రైతులు

## పంట అప్పులు రెన్యువల్ చేసుకోవాలి

**– ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తుగ్గలి శాఖ మేనేజర్ కే.జలజ కుమారి.**

**తుగ్గలి:** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తుగ్గలి శాఖ సంబంధించిన రైతులందరూ నిర్ణీత గడువు లోపల పంట అప్పులకు వడ్డీలు మాత్రమే చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తుగ్గలి శాఖ మేనేజర్ కే.జలజ కుమారి శుక్రవారం రోజున తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుగ్గలి రైతులు ఏప్రిల్ 15 నుండి 24 తేదీ, మామిళ్ళకుంట రైతులు ఏప్రిల్ 27 నుండి మే 2వ తేదీ,గిరిగెట్ల రైతులు మే 4 నుండి మే 11వ తేదీ,అమీనాబాద్ రైతులు మే 12 నుండి మే 15వ తేదీ, చెన్నంపల్లి రైతులు మే 16 నుండి మే 22 తేదీ,రామలింగయ్యపల్లి రైతులు మే 25 నుండి జూన్ 2వ తేదీ,కే.పీ గుడిసెలు రైతులు జూన్ 3 నుండి జూన్ 6వ తేదీ,డి.సీ కొండ రైతులు జూన్ 8 నుండి జూన్ 11వ తేదీ,జి.జి రాళ్ల రైతులు జూన్ 12 నుండి జూన్ 18వ తేదీ,శభాష్ పురం రైతులు జూన్ 19 నుండి జూన్ 26 తేదీ,పి.సీ కొండ రైతులు జూన్ 29 నుండి జూలై 2వ తేదీలలో వడ్డీలు చెల్లించి పంట అప్పులు రెన్యువల్ చేసుకోవాలని ఆమె తెలియజేశారు.బ్యాంకు వారు ఇచ్చిన తేదీలలో మాత్రమే ఆ గ్రామాలకు సంబంధించిన పంట అప్పులు రెన్యువల్ చేయబడతాయని,నిర్ణీత గడువులో రాని రైతులు జులై నెలలో పంట అప్పులు రెన్యువల్ చేసుకోవాలని ఆమె తెలియజేశారు. రెన్యువల్ కొరకు వచ్చే రైతులు రైతులకు సంబంధించిన ఒరిజినల్ 1బి, ఆధార్,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లను ఒకరోజు ముందుగా బ్యాంకు నందు అందజేయాలని ఆమె తెలియజేశారు. రైతులందరూ గ్రామాలకు కేటాయించిన తేదీలలో పంటల అప్పులను రెన్యువల్ చేసుకుని బ్యాంకు సిబ్బందికు సహకరించాలని బ్యాంకు మేనేజర్ కే.జలజ కుమారి తెలియజేశారు.

## పోషణ పక్వాడ కార్యక్రమాలు ప్రారంభం

**చాగలమర్రి** పౌష్టికాహారం, టీకాల గురించి వివరిస్తున్న డాక్టర్ ప్రత్యూష మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాలు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో గురువారం ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ప్రత్యూష , ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సుశీల ప్రారంభించారు. ప్రభుత్వ, ప్రవేట్ మేటర్నిటీ ఆస్పత్రిలో కూడా పోషణ పక్వాడ కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ , సిడిపిఓ నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ చిన్నపిల్లలకు మొబైల్ దూరంగా ఉంచాలన్నారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నుండి ఆహారం తెచ్చి పిల్లలకు ఇవ్వరాదని, ఇంటిలో సహజంగా చేసిన ఆహారాన్ని మాత్రమే ఇవాళ అన్నారు. చిప్స్, కురుకురే వంటి జంక్ ఫుడ్స్ కు బదులుగా శనగలు, పప్పులు, పల్లీలు, చిరుధాన్యాలతో తయారైన పాప్ కార్న్, పండ్లు ఆరోగ్యకరమైన స్నాక్స్ ను వినియోగించాలని సూచించారు. పౌష్టికాహారంతో పాటు సరైన సమయానికి టీకాలను వైద్య సిబ్బంది చే వేయించాలని సూచించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల మాట్లాడుతూ పౌష్టికాహార తయారీ పోటీలను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలని తెలిపారు. చిన్నపిల్లల మానసిక, శారీరక పరిపక్వత కోసం బొమ్మల తయారీ తదితర పోటీలను నిర్వహించాలన్నారు. హానికరా అలవాట్లు మార్చుకోవాలని ఆమె సూచించారు. చక్కెరకు దూరంగా ఉంచాలని జ్ఞాపక శక్తి ఆలోచన వికాసం చిన్నపిల్లలకు దెబ్బతింటాయన్నారు. చిన్నపిల్లలకు మొబైల్ ఇవ్వడం ద్వారా కంటి చూపు, మెదడు అభివృద్ధిపై చెడు ప్రభావం చూపుతుందన్నారు. ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఇవ్వాలన్నారు. దీంతో రోగ నిరోధక శక్తి పెరిగి మెదడు అభివృద్ధి చెందుతుందన్నారు. చిన్నపిల్లలను ఇంట్లో బయట ఆడుకునేందుకు వీలు కల్పించాలన్నారు. శారీరక నైపుణ్యాలు మెరుగవుతాయని తెలిపారు. ఎక్కువ సమయం చిన్న పిల్లలతో గడపాలని ఇందువల్ల వారి అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడి కేంద్రాల పరిధిలోని గర్భవతులు, కిషోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మాంసం స్వాధీనం



**హైదరాబాద్** హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సుల్తాన్పూర్ మదిన హిల్స్ కాలనీ అక్రమంగా నిలువ ఉంచిన 100 క్వింటల్లా మాంసం బోటి తలకాయలు కాళ్లు నిలువ ఉంచిన గోదాం పై సమాచారం తెలుసుకుని జీహెచ్ఎంసి అధికారులు రైడ్ చేసి బాలాపూర్ పోలీసుల సహకారంతో సీజ్ చేసారు.

## వైద్య సేవల నిలయం జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి




**పెద్దపల్లి** జిల్లా ప్రధాన ఆసుపత్రి వైద్య సేవలకు నిలయంగా మారిందని, ఇక్కడ అన్ని రకాల సేవలు ఉచితంగా లభిస్తున్నాయని, దీనిని అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శు క్రవారం పెద్దపల్లి జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఉచిత ఆయుష్ వైద్య శిబిరాన్ని ప్రజ్వలన చేసి కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆయుర్వేద, హోమియో, యునాని మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, జిల్లా ఆయుష్ ఆస్పత్రిలో రోజు 100నుండి 120 మంది బయటి రోగులు వైద్య సేవలు వినియోగించుకుంటున్నారని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన మందులు , వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నార ని జిల్లా ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు. అంతకంటే ముందు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రకరకాల యునాని, ఆయుర్వే దిక్, హోమియోపతి మెగా వైద్య శిబిర మందుల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఆరోగ్య వైద్యశాఖ అధికారి డాక్టర్. ప్రమోద్ కుమార్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆయుష్ వైద్యులు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న సినీ నటుడు సాయి ధర్మ తేజ్



**వేములవాడ (ఏప్రిల్ 10) వేములవాడ:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం అయిన శ్రీ భీమేశ్వర స్వామివారిని ప్రముఖ సినీ నటుడు సాయి ధర్మ తేజ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తి శ్రద్ధలతో కోడె మొక్కును చెల్లించుకున్నారు.పూజల అనంతరం ఆలయ అధికారులు,అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.దర్శనం అనంతరం సాయి ధర్మ తేజ్ మాట్లాడుతూ వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.తనకు ఆలయ అధికారులు,పోలీసులు,పాత్రికేయ మిత్రులు సహకరించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు.స్వామివారి ఆశీస్సులు తనకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానని,స్వామి దర్శనం అనంతరం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు,అర్చకులు పాల్గొన్నారు.

## ఏపీఏఐఎంఎస్ యాప్ రైతులకు

# ఎంతో ప్రయోజకరం

**తుగ్గలి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీ? ఏఐఎంఎస్ యాప్ రైతులకు ఎంతో ప్రయోజకరమని తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు.సరైన సమయంలో సమాచారం అందించి రైతులను చైతన్య పరచడానికే రాష్ట్ర ప్రభుత్వం ఏపీ? ఏఐఎంఎస్ యాప్ ను అందుబాటులోకి తీసుకొని వచ్చిందని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు.

శుక్రవారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీ?ఏఐఎంఎస్ యాప్ ద్వారా రైతులకు పంటల యాజమాన్యం గురించి,తెగుళ్ళ నివారణ గురించి,ప్రభుత్వ పథకాల గురించి, వ్యవసాయ శాఖ అధికారుల సమాచారం గురించి ఈ యాప్ తెలియజేస్తుందని,ఏఐ సలహాలను కూడా తెలియజేస్తుందని ఆయన వివరించారు.వాయిస్ సపోర్టుతో వ్యక్తిగత సలహాలు,ఉబర్ తరహా సర్వీసులైన ట్రాక్టర్,హార్వెస్టర్లు మరియు డ్రోన్లను యాప్ లోని బుక్ చేసుకోవచ్చు ఆయన తెలియజేశారు.అదేవిధంగా ఈ యాప్ ద్వారా వాతావరణ పరిస్థితులను,పంట ధాన్యాల మార్కెట్ స్థితిగతులను,పంటలకు సోగిన తెగులు నివారణ సూచనలను,ప్రభుత్వం అందించే యంత్రాలు వివరాలను ఈ యాప్ ద్వారా సులభంగా తెలుసుకోవచ్చని ఆయన తెలియజేశారు.రైతులకు సంబంధించిన సమస్యలను కూడా ఈ యాప్ ద్వారానే వ్యవసాయ శాఖ అధికారులు పరిష్కార మార్గం తెలియజేస్తారని ఆయన తెలియజేశారు.అదేవిధంగా రైతు విశిష్ట సంఖ్య పెండింగ్ గల రైతులు ఆర్ఎస్కే లను సంప్రదించి విశిష్ట సంఖ్యను పొందాలని,విశిష్ట సంఖ్యలేని రైతులకు ప్రభుత్వం నుంచి అందే ఏ పథకాలు వర్తించవని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ లు సరస్వతి,లక్ష్మీ నారాయణ,విఏఏ సూర్య ప్రకాశ్ రెడ్డి, ఎంపీఈఓ స్రవంతి మరియు రైతులకు తదితరులు పాల్గొన్నారు.

# అన్నా.. దేవుడే నన్ను పంపిండు

చర్చించినట్లు సమాచారం. ఆ తర్వాత జీవన్ రెడ్డి బృందంతో కలిసి కేసీఆర్ భోజనం చేశారు. నిజానికి గత కొన్నాళ్లుగా కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాల పట్ల జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ముఖ్యంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్లో చేరడం, పార్టీలో తనకు తగిన గౌరవం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ వచ్చారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా జగిత్యాలలోని జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించారు. 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానం ఉన్న జీవన్ రెడ్డి వంటి మేధావి పార్టీలోకి రావడం బీఆర్ఎస్కు కొండంత అండని ఆ పార్టీ వర్గాలుచెబుతున్నాయి. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కనుమరుగవుతున్నాయని, అభివృద్ధి కుంటుపడుతోందని జీవన్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం సుస్థిరంగా ఉండాలన్నా, రైతులు సంతోషంగా ఉండాలన్నా మళ్లీ కేసీఆర్ నాయకత్వం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. జిల్లాలో తనకంటూ ప్రత్యేక అనుచరగణం ఉన్న జీవన్ రెడ్డి చేరికతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ మరింత పటిష్టం కానుంది. రాబోయే రోజుల్లో ఆయనకు పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ప్రతి జిల్లాలో కీమోథెరపీ సెంటర్

రూ. 1.59 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినా, గుండెపోటు వచ్చినా, విష జ్వరాలు ప్రబలినా గంటల తరబడి ప్రయాణం చేసి హైదరాబాద్కు వెళ్లాల్సిన ఇబ్బందులకు ఈ క్రిటికల్ కేర్ బ్లాక్ ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. జిల్లా ఆసుపత్రిలోనే 90 శాతం వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి జిల్లాలో క్యాన్సర్ రోగుల కోసం కీమోథెరపీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. నాగర్కర్నూల్ ఆసుపత్రి అభివృద్ధి కోసం కలెక్టర్ ఆధ్వర్యంలో రూ. 2.65 కోట్లు కేటాయించామని అవసరమైన పరికరాలను నేరుగా కొనుగోలు చేసే అధికారం కలెక్టర్కు ఇచ్చామని తెలిపారు.కేవలం రోగులకే కాకుండా రేపటి వైద్యులను తీర్చిదిద్దే మెడికల్ కళాశాల విద్యార్థుల సౌకర్యాలపైనా మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రంలోని 35 మెడికల్ కాలేజీల్లో హాస్టల్ వసతులు, లైబ్రరీలు, ల్యాబొరేటరీలను ఆధునీకరిస్తున్నామని చెప్పారు. అనంతరం విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖిలో స్టైపెండ్లు, క్లినికల్ ట్రైనింగ్, ఇతర వసతులపై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడినా ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందని హామీ ఇచ్చారు. నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిని 550 పడకల సామర్థ్యానికి పెంచి నాణ్యమైన సేవలు అందించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై హర్షం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత, ఇతర రోజువారీ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు.

## బెంగాల్లో బీజేపీ హామీల వర్షం

లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి మండలంలో కనీసం ఒక మహిళా పోలీస్ స్టేషన్తో పాటు, ప్రతి పోలీస్ స్టేషన్లో ఒక సహాయ కేంద్రం కూడా ఉంటుందని షా చెప్పారు.తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే యూసీసీ అమలు చేసి తీరుతామని, బెంగాల్లోని ప్రతి పౌరుడికి ఒకే చట్టం ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ, ప్రభుత్వం ఏర్పడిన 45 రోజుల్లోనే ఏడో పే కమిషన్ అమలుచేస్తామని హామీ ఇచ్చారు. ఇక, యువతకు కూడా నిరుద్యోగ భృతి ప్రకటించారు. ఇటీవలే గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారికి నెలకు రూ. 3,000 భృతి ఇవ్వనున్నట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారికి ఒకేసారి రూ. 15,000 ఆర్థిక సహాయం కూడా అందించనున్నట్లు షా చెప్పారు. రైతుల విషయానికొస్తే పీఎం-కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద అదనంగా రూ. 3,000 ఇస్తామని, దీంతో మొత్తం సహాయం ఏడాదికి రూ. 9,000కు చేరుతుందని బీజేపీ హామీ ఇచ్చింది. రైతులు తమ పంటను తక్కువ ధరలకు అమ్ముకోవలసిన పరిస్థితి రాకుండా ఉండేందుకు, బీజేపీ ప్రభుత్వం వరికి క్వింటాల్కు రూ. 3,100 చొప్పున 100 శాతం కొనుగోలు చేస్తుందని షా ప్రకటించారు. వరి, బంగాళాదుంప, మామిడి పండించే రైతులకు సరైన విలువ లభించేలా ఒక కొత్త పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు ఆయన తెలిపారు.

## లొంగిపోయిన 42 మంది మావోయిస్టులు

కలిసిన తర్వాతే వారి జీవితాలు బాగున్నాయని చెప్పారు. మావోయిస్టు కీలక నేత గణపతి మృతి చెందారన్న వార్తలపై డీజీపీ స్పందించారు. గణపతి ఇంకా బతికే ఉన్నారని అయితే ఆయన ప్రస్తుతం అడవుల్లో లేరని చెప్పారు. అనారోగ్య సమస్యల రీత్యా ఎప్పుడో అడవినీ వీడినట్లు తమకు సమాచారం ఉందన్నారు. మావోయిస్టు పార్టీపై నిషేధం ఎత్తివేయాలన్న డిమాండ్ను డీజీపీ తోసిపుచ్చారు. పార్టీపై నిషేధం ఎత్తివేయాలనడం సరికాదన్నారు. ప్రజల కోసం పోరాడటానికి, ప్రజల్లో ఉండి పని చేయడానికి ఏ రాజకీయ పార్టీతోనో లేదా సాయుధ సంస్థలతోనో సంబంధం ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. ప్రజాస్వామ్యయుతంగా ఎవరైనా సేవ చేయవచ్చునని చెప్పారు.తెలంగాణలో ఎన్ఐఏ సోదాలు, నోటీసులపై స్పందిస్తూ ఎన్ఐఏ నోటీసులతో తెలంగాణ పోలీసులకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఒక కేసు దర్యాప్తులో భాగంగా వారు ఎవరిని విచారించాలనుకుంటున్నారో వారికి మాత్రమే నోటీసులు ఇస్తున్నారని చెప్పారు. అది వారి పరిధిలోని అంశమని తమకు వివరాలు తెలియవని అన్నారు. కొంతమంది మావోయిస్టులు లొంగిపోయిన తర్వాత బయటకు వెళ్లి తాము అరెస్ట్ అయ్యామని చెప్పుకోవడంపై డీజీపీ అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణను మావోయిస్టు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే క్రమంలో పోలీసుల వ్యూహాలు ఫలించాయని చెప్పారు. ఇకపై శాంతిభద్రతల పరిరక్షణకు మరింత ప్రాధాన్యత ఇస్తామని డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడించారు.

## బృందావనంలో మృత్యు ఘోష

వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. వివరాల్లోకి వెళితే, పంజాబ్కు చెందిన సుమారు 30 మంది యాత్రికులు శుక్రవారం మధ్యాహ్నం పడవలో యమునా నదిలో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో పడవ అదుపుతప్పి నదిపై ఉన్న ఫ్లోటింగ్ పాంటూన్ వంతెన (పైపా బ్రిడ్జి)ను ఢీకొట్టింది. దీంతో పడవ ఒక్కసారిగా నీటిలో మునిగిపోయింది. సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, స్థానిక గజ ఈతగాళ్లు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు 14 మందిని కాపాడి ఆసుపత్రికి తరలించగా, 10 మృతదేహాలను వెలికితీశారు. గల్లంతైన వారి కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు యమునా నదిలో తీవ్రంగా గాలిస్తున్నాయి. బృందావనంలో జరిగిన ఈ పడవ ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, బాధిత కుటుంబాలకు తక్షణమే తగిన పరిహారం అందజేయాలని అధికారులకు సూచించారు. పుణ్యక్షేత్రమైన బృందావనంలో భక్తుల మరణంతో విషాద ఛాయలు అలముకున్నాయి. యమునా నది తీరం భక్తుల ఆర్తనాదాలతో నిండిపోయింది. తమ వారు సురక్షితంగా తిరిగి రావాలని గల్లంతైన వారి బంధువులు నదీ తీరంలో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. నదిలో నీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో సహాయక చర్యలకు కొంత ఆటంకం కలుగుతోందని అధికారులు తెలిపారు.

## డీల్ కుదరకపోతే దాడులే

న్యూయార్క్ పోస్ట్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ చర్చలు విఫలమైతే అమెరికా ఆయుధాలను చాలా సమర్థవంతంగా ఉపయోగిస్తుందని హెచ్చరించారు. "మేము పునఃప్రారంభిస్తున్నాం, నౌకలలో అత్యుత్తమమైన మందుగుండు సామగ్రిని, ఇప్పటివరకు తయారు చేసిన అత్యుత్తమ ఆయుధాలను నింపుతున్నాం గతంలో మేము ఉపయోగించిన వాటి కంటే కూడా మెరుగైనవి. వాటితోనే మేము వాటిని పేల్చివేశాం ఒకవేళ మన మధ్య ఒప్పందం కుదరకపోతే, మేము వాటిని ఉపయోగిస్తాం" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.ఇక, అమెరికా తరఫున ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్లు పాల్గొంటున్నారు. కానీ, ఇరాన్ తరఫున ఎవరు చర్చల్లో పాల్గొంటారనేది ఇంకా స్పష్టత లేకపోవడం గమనార్హం.ఇదిలా ఉండగా, పాకిస్థాన్లో జరుగుతున్న ఈ చర్చలపై అనిశ్చితి నెలకొంది. ఇరాన్ నుంచి మధ్యవర్తుల రాకపై ఇంకా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని సరిగ్గా అమలు చేయడంలో విఫలమయ్యారని ఇరుపక్షాలు ఒకరిపై ఒకరు ఆరోపించుకుంటున్నాయి. ఒప్పందం ప్రకారం తిరిగి తెరవాల్సిన హర్మూజ్ జలసంధి విషయంలో ఇరాన్ వ్యవహరించిన తీరుపై డొనాల్డ్ ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, లెబనాన్లో ఇజ్రాయెల్ దాడులపై టెహ్రాన్ తీవ్రంగా స్పందిస్తూ అది కూడా ఒప్పందం పరిధిలోకి వస్తుందని నొక్కి చెబుతోంది. "యుద్ధాన్ని ముగించడానికి చర్చలు జరపడం అనేది అన్ని రంగాలలో, ముఖ్యంగా లెబనాన్లో అమెరికా తన కాల్పుల విరమణ ఒప్పందానికి కట్టుబడి ఉండటంపై ఆధారపడి ఉంటుంది" అని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఖాయి అన్నారు. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు మరోసారి బెదిరింపులకు దిగడం పీటముడి మరింత బిగుసుకునే అవకాశం ఉంది. ఇక, ఇరాన్ యుద్ధం ముగింపునకు ప్రతిపాదించిన 10 అంశాలపై కూడా అమెరికా విబేధిస్తోంది.ఇదే సమయంలో పాకిస్థాన్, ఇజ్రాయెల్ మధ్య మాటల యుద్ధం మరింత సందిగ్ధతకు దారితీసింది. పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా అసిఫ్ సోషల్ మీడియాలో ఇజ్రాయెల్పై పెట్టిన పోస్ట్ ఇరు దేశాల మధ్య చిచ్చు రేపింది. ఇజ్రాయెల్ను ఆయన కేన్సర్తో పోల్చుతూ దానిని నిర్మూలించాలని సంచలనానికి తెరతీశారు. దీంతో ఇజ్రాయెల్ ప్రధాని, విదేశాంగ మంత్రి తీవ్రంగా స్పందించారు. అయితే, పాక్ రక్షణ మంత్రి తన పోస్ట్ను డిలీట్ చేయడంతో వివాదం కొంత సద్దుమణిగింది.

RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana



# యువతీ యువకులకు సువర్ణావకాశం





కోహెడ (తెలంగాణ వాణి విలేకరి) సిద్దిపేట జిల్లా వాసులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే సత్సంకల్పంతో సిద్దిపేట పోలీసు యంత్రాంగం సురక్ష సిద్దిపేటలో భాగంగా "సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర" పేరుతో ఒక భారీ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తోంది అని ఈ ముందడుగు కార్యక్రమం ద్వారా జిల్లాలోని అర్హులైన యువతీ యువకులకు ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు పొందే సువర్ణావకాశాన్ని కల్పిస్తున్నట్లు కోహెడ మండలంలోని యువతీ యువకులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకొవలని ఉద్యోగ అవకాశాలను పొందవలసిందిగా హుస్నాబాద్ ఏసిపి ఎస్ సదానంద,సర్కిల్ ఇన్స్పెక్టర్ కే శ్రీనివాస్,కోహెడ ఎస్ఐ అభిలాష్ సూచించారు. ఈ కార్యక్రమంలో కోహెడ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు, నాయకులు వ్యాపారవేత్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిఘా నీడలో గ్రామాలు సీసీ కెమెరాలే రక్షణ

## నేరాల నిర్మూలనకు సీసీ కెమెరాలు తప్పనిసరి

## హుస్నాబాద్ ఏసిపి ఎస్ సదానందం



కోహెడ (తెలంగాణ వాణి విలేకరి) సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని అన్ని గ్రామ సర్పంచులు ఉప సర్పంచులు నాయకులు వ్యాపారవేత్తలు ముఖ్య వ్యక్తులతో సురక్ష నేత్ర కార్యక్రమాన్ని హుస్నాబాద్ ఏసిపి ఎస్ సదానందం,సర్కిల్ ఇన్స్పెక్టర్ కే శ్రీనువాస్, కోహెడ ఎస్ఐ పి అభిలాష్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతో నేరాలను నిర్మూలించవచ్చని గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతో ఎవరైనా నేరాలకు పాల్పడితే వెంటనే చేదించేందుకు వీలుంటుందని రాత్రి పగలు అని తేడా లేకుండా నిరంతరం పనిచేస్తాయని రక్షణ కోసం గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన సులువుగా తెలుసుకోవడానికి కేసులను చేధించడానికి దోహదపడతాయని తెలిపినారు.ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు సర్పంచులు నాయకులు వ్యాపారవేత్తలు ఆర్థికంగా వున్న వ్యక్తులు సీసీ కెమెరాల ఏర్పాటుకు తోడ్పడాలని అందరూ కలిసికట్టుగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరాగా సమావేశంలో పాల్గొన్న సర్పంచులు ఉపసర్పంచ్ లు నాయకులు వ్యాపారవేత్తలు సూచనలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం.కోహెడ మండల కేంద్రానికి సంబంధించిన సీసీ కెమెరాల ఏర్పాటుకు సర్పంచ్ ఇతర నాయకులు వ్యాపారవేత్తలు అన్ని సంఘాల వారు కలిసి మొదటగా "రెండు లక్షల పది వేయిల" రూపాయల చెక్కు అందజేశారు.

# విద్యుత్ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

## బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి



హుస్నాబాద్ ఏప్రిల్ 10 (తెలంగాణ వాణి ఆర్ సి) తెలంగాణ విద్యుత్తు కార్మికులు న్యాయమైన పరిష్కారం కోసం గత మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం, విద్యుత్ అధికారులు పట్టించు కోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా బాధాకరమని హుస్నాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి ఆరోపించారు. వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా విద్యుత్ సంస్థ లో ఉద్యోగ భద్రత లేకుండా పని చేస్తున్నారని, వారికి కనీస వేతనాలు కుడా ఇచ్చే పరిస్థితి లో విద్యుత్ సంస్థ లేకుండా పోయిందని, విద్యుత్ సంస్థ లో ఎన్నో సంవత్సరాలుగా ఆపరేటర్ గా, మీటర్ రిడింగ్, యస్ పి ఎమ్, గ్రౌండ్ లెవెల్ వర్క్ లో పని చేస్తున్నారని, ఆర్టిజన్ కార్మికులకు అర్హత బట్టి ఉద్యోగ మార్పులు హోదా కల్పించాలి కానీ విద్యుత్తు సంస్థ పట్టించుకోవడం లేదని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయిందని అన్నారు. విద్యుత్ కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు టిఆర్ఎస్ పార్టీ వారి పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ కార్మికులు బి.ఆర్ఎస్ పార్టీ నాయకులు బొజ్జ హరీష్,యాస శ్రీనివాస్, కందుకూరి సతీష్, గోపగోని అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు పర్యవేక్షణ.

# డిఆర్డిఓ రఘువరన్

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 10 (తెలంగాణ వాణి విలేకరి)జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో



ఉపాధి హామీ పనులు పర్యవేక్షణ డిఆర్డిఓరఘువరన్ చేశారు. వేములకుర్తి గ్రామంలో జరుగుతున్న ఎస్టీ పనులు భర్తీపూర్ గ్రామంలో జరుగుతున్న ఎస్టీ పనులు ఇబ్రహీంపట్నం మండలంలో జరుగుచున్న వివో బిల్డింగ్స్ నర్సరీ పనులు పర్యవేక్షించడం జరిగింది. తదుపరి పంచాయతీ సెక్రటరీలు. క్షేత్ర సహాయకులచే సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రతి గ్రామంలో 100 మంది లేబర్ పనిచేయాలి దానికి అనుగుణంగా పనుల నిర్వహణ చేపట్టాలి పనుల వద్ద వసతులు కల్పించాలి నర్సరీ పనులు పూర్తిస్థాయిలో వచ్చే సంవత్సరం మొక్కలు నాటుటకు సిద్ధం చేయాలి అదేవిధంగా నూతన పను లు గుర్తించి సాక్ష్యం తీసుకొని కొత్త పనులు చేపట్టాలి ఎవరైతే లక్ష్యానికి అనుగుణంగా చేరువ కారు వారిపై క్షేత్ర సహాయకులపై సమత సిబ్బందిపై చర్యలు తీసుకోబడుననితెలపడం జరిగింది తదుపరి వార్డ్ మెంబర్ల ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమాన్ని కూడా హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ,ఏపీఓ కొమురయ్య,ఏపిఎం శంకర్ వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన

# సర్పంచ్ నల్లగంతుల రవి

డిండి (తెలంగాణ వాణి ప్రతినిధి ) డిండి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో డిండి గ్రామ




సర్పంచ్ నల్లగంతుల రవి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ రహదారి కావడం తో పలు గ్రామాల నుంచి వందల సంఖ్యలో ప్రయాణికులు వస్తుంటారన్నారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోరటి జంగయ్య, ఉపసర్పంచ్ కౌసర్ రషీద్, వార్డు సభ్యులు భూషిపాక బాలయ్య,గుర్రం సురేష్,మూడవత్ జైపాల్,నూకం చంద్రయ్య, అమృత్, కుత్తటి మహేష్, కర్నాటి అజయ్ కుమార్, పొలం రాంబాబు, వావిల్లా బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు తొందరగా పూర్తి చేయాలి

హైదరాబాద్/ శేరిలింగంపల్లి ఏప్రిల్ 10 (తెలంగాణ వాణి విలేకరి) సైబరాబాద్ మునిసిపల్



కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఐఏఎస్ అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జోన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు, 99 రోజుల ప్రణాళిక లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు.ముఖ్యమైన నిర్ణయాలు

**ఇంజనీరింగ్ విభాగం:**

50 శాతానికి పైగా పూర్తయిన పనులను 99 రోజులప్రణాళికలోగా పూర్తి చేయాలి. రోడ్లపై గుంతలను గుర్తించి ప్రతి 15 రోజులకోసారి నివేదిక ఇవ్వాలి. ఏప్రిల్ 15 లోగా పూడికతీత పనులు పూర్తి కావాలి.పార్కులు క్రీడలు: అమీన్‌పూర్ పార్కు పనుల ఆవశ్యకతను తనిఖీ చేయాలి. ఏప్రిల్ నెలాఖరులోగా క్రీడల అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి. కొత్త స్టేడియాల కోసం ఖాళీ స్థలాలను గుర్తించి సోమవారంలోగా వివరాలు ఇవ్వాలి.

**టౌన్ ప్లానింగ్:** పటాన్‌చెరు పరిధిలోని పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి. ఖాజాగూడలోని ఎంజేర్ బిల్డింగ్ సెల్లార్ స్ట్రక్చరల్ అనాలిసిస్ కోసం జేఎన్టీయూ అధికారులకు లేఖ రాయాలని ఆదేశించారు.

**జంక్షన్ల అభివృద్ధి:** ఫుట్‌పాత్‌లు, మీడియన్ పెయింటింగ్ పనులకు సంబంధించి సర్కిల్ వారీగా ప్రతిపాదనలను సోమవారంలోగా సిద్ధం చేయాలి. ట్రాఫిక్ నీటి నిల్వ సమస్యలు: ట్రాఫిక్ పోలీసులు గుర్తించిన 18 నీటి నిల్వ పాయింట్ల వద్ద శాశ్వత పరిష్కారాలు చూపాలి. సాధ్యం కాని చోట తాత్కాలిక చర్యలు చేపట్టాలి. ఫర్యాదుల పరిష్కారం ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వారానికోసారి సమీక్షించనున్నారు అభివృద్ధి పనుల్లో జాప్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని హేమంత్ బోర్ఖడే ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఉప కమిషనర్ అని విభాగాల అధికారులు హాజరయ్యారు

# ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి



అందోల్/రాయికోడ్: ఏప్రిల్ 10(తెలంగాణ వాణి) రాయికోడ్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో శుక్రవారం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరసింహులు, ఎమ్మార్వో ఆశాజ్యోతి, మాజీ జెడ్పిటిసి మల్లికార్జున్ పటేల్, సర్పంచ్ ఎల్గోయి లక్ష్మణ్ చేతుల మీదుగా మహెబత్‌పూర్ గ్రామానికి చెందిన అలిగే సుందర్ లబ్ధిదారుడికి చెక్కు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేదింటి ఆడపడుచులకు ఈ పథకం ఎంతో అండగా ఉంటుందని తెలిపారు. అందిన ఆర్థిక సహాయాన్ని అవసరాలకు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలి

## యువజన కాంగ్రెస్ డిండి మండల అధ్యక్షులు గడ్డమీది సాయి



డిండి (తెలంగాణ వాణి ప్రతినిధి ) డిండి మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ డిండి మండల అధ్యక్షులు గడ్డమీది సాయి మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.లంబాడా సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ సామాజిక న్యాయం సాధించాలంటే బాలూనాయక్ ను మంత్రివర్గంలోకి తీసుకోవడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. ఎంపీటీసీ గా ప్రారంభించి,మార్కెట్ కమిటీ చైర్మన్,జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ కీలక పాత్ర పోషించిన ఆయన రెండు సార్లు ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా గుర్తు చేశారు.దేవరకొండ లో రోడ్లు ,విద్యుత్ , తాగునీరు వంటి సౌకర్యాలను కల్పించి గిరిజన ప్రాంతాల రూపురేఖలు మార్చినా అభివృద్ధి ప్రదాతగా బాలునాయక్ నిలిచారని ఆయన ప్రశంసించారు.

# కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయండి

## వేములవాడ బీఆర్ఎస్ నాయకుల పిలుపు



వేములవాడ (తెలంగాణ వాణి ప్రతినిధి) యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తమ ప్రతిభను చాటుకోవాలని బీఆర్ఎస్ నాయకులు ఆకాంక్షించారు. వేములవాడ పట్టణంలో నియోజకవర్గ ఇంచార్జి చెల్మడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాట్లను నాయకులు పరిశీలించారు. రెండో బైపాస్ రోడ్డులోని క్రీడా ప్రాంగణాన్ని సందర్శించిన వారు పోటీల నిర్వహణపై చర్చించారు. ఈ టోర్నమెంట్‌లో విజేతలకు ప్రథమ బహుమతిగా 50,000 రూపాయలు, ద్వితీయ బహుమతిగా 25,000 రూపాయలతో పాటు షీల్డ్‌లు అందజేయనున్నారు. పట్టణంలోని 28 వార్డులను కలిపి మొత్తం 14 జట్లుగా విభజించి డ్రాల పద్ధతిలో పోటీలు నిర్వహిస్తామని, సీనియర్ క్రీడాకారుడు పెద్ది రాజు ఈ పోటీలను పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏనుగు తిరుపతి రెడ్డి, రామతీర్థపు రాజు, నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్ మరియు ఇతర ముఖ్య నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ విజయలక్ష్మిని పరామర్శించిన "కోనేరు"



పాల్వంచ (తెలంగాణ వాణి) ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో 34వ డివిజన్ (కరకవాగు) కార్పొరేటర్ బట్టు విజయలక్ష్మి, లక్ష్మణ్ నాయక్ దంపతులను కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ ( చిన్ని) శుక్రవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అయితే 34వ డివిజన్ కార్పొరేటర్ బట్టు విజయలక్ష్మి, లక్ష్మణ్ నాయక్ దంపతుల చిన్న కుమారుడు విక్కీ అఖిల్ నందన్ నాయక్ మరణించిన విషయాన్ని తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అంతేగాక దంపతులు ఇరువురికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాల్వంచ టౌన్ ప్రెసిడెంట్ నూకాల రంగారావు, 59వ డివిజన్ కార్పొరేటర్ రవి రాంబాబు,55 వ డివిజన్ కార్పొరేటర్ హరిహరన్ యాదవ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.జె.కె.అహ్మద్, 39వ డివిజన్ నాయకులు జొన్నాడ కృష్ణ, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పూలే జయంతి ఉత్సవాల కన్వీనర్ గా

# ప్రొఫెసర్ సంగని మల్లేశ్వర్



తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, (ఏప్రిల్ 10 ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పూలే జయంతి ఉత్సవాల కమిటీలో కాకతీయ విశ్వవిద్యాలయం కు చెందిన ప్రొఫెసర్ సంగని మల్లేశ్వర్ కన్వీనర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బాలమాయ దేవి ఉత్తర్వులు జారీ చేశారు. గత రెండున్నర దశాబ్దాలుగా బీసీ వాదాన్ని, బీసీల అభ్యున్నతి కోసం,హక్కుల కోసం అహర్నిశలు పాటుపడుతూనే పూలే ఆశయ సాధన సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులుగా సైతం వారు చేస్తున్న సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం కన్వీనర్ గా నియమించడం పట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కమిటీకి చైర్మన్ గా వి. హనుమంతరావు మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు నియామకం అయ్యారు. ఈ సందర్భంగా మల్లేశ్వర్ కు పలువురు అభినందనలు తెలిపారు.

## వరంగల్ ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆరె సంక్షేమ సంఘం నాయకులు

**రాష్ట్ర భవన నిర్మాణానికి నిధులు**

**కేటాయించాలని వినతిపత్రం అందజేత**



తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, ( ఏప్రిల్ 10) : వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య జన్మదినం సందర్భంగా ఎక్సైజ్ కాలనీలోని తన నివాసంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టిపెల్లి శివాజీ నేతృత్వంలో రాష్ట్ర మరియు జిల్లా నాయకులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే హైదరాబాదులోని ఉప్పల్ బాగయాత్ లో నిర్మించ తలపెట్టిన ఆరె సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి ఎంపీ ఫండ్స్ నుండి కొంత మేరకు నిధులను కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య సానుకూలంగా స్పందిస్తూ, శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్క నాయకుడికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, హైదరాబాదులో గల రాష్ట్ర ఆరె సంక్షేమ సంఘ భవనిర్మాణానికి త్వరలోనే నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఆరె కులస్తుల జీవన విధానం తనకు బాగా తెలిసినదని పేర్కొంటూ, వారి సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం ఎప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్,రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు మోర్తాల చందర్ రావు, రాష్ట్ర నాయకులు నాగుర్ల శంకర్ రావు,ఇంగ్లె శివాజీ మారుజోడు నర్సింహ రావు,జిల్లా నాయకులు కుడ్లే మనోహర్ రావు, పేర్వాల లింగమూర్తి,తుమ్మనపల్లి శ్రీనివాస్,అస్నాల శ్రీనివాస్,గురుజాల నిరంజన్ రావు,వాడికారి లక్ష్మణ్ రావు,లోనె దీపక్ జీ, లడే శివ,అంబీరు శ్రీకాంత్, దౌలత్ భాజీ యుగేందర్, అడగాని శివాజీ, గైకోటి రవీందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే సాధ్యం

**జీవన శైలిలో యోగ ఒక భాగంగా అలవర్చుకోవాలి.**

**రాష్ట్ర పంచాయితీ రాజ్ మంత్రి సీతక్క.**



ములుగు,ఏప్రిల్10(తెలంగాణ వాణి):యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, రోజువారి జీవనశైలిలో యోగ ప్రక్రియను ఒక భాగంగా దినచర్య అలవర్చుకోవాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా బండారుపల్లి గిరిజన భవన్ లో 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'హెల్త్ వీక్ లో భాగంగా హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హానిమాన్ 271వ జయంతిని పురస్కరించుకుని ప్రపంచ హోమియోపతి (ఆయుష్ డే)దినోత్సవ యోగ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకరతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ యోగా చేయడం ద్వారానే సంపూర్ణమైన ఆరోగ్యం సాధ్యమవుతుందని ప్రజల దినచర్యలో యోగా ఒక భాగంగా అలవర్చుకోవాలని ఉదయం 30నిమిషాల నుంచి 60నిమిషాల వరకు యోగ చేయడం ద్వారా శరీరం మెదడు చురుకుగా పనిచేస్తాయని తెలిపారు. పురాతన కాలం నుంచి యోగాసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. సంపూర్ణమైన ఆరోగ్యం ద్వారా మాత్రమే మనిషి తన ఆశలను ఆశయాలను ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా యోగ దినచర్యగా అవలంబించుకోవడం ద్వారా శరీరానికి మనసుకి ఉపశమనాన్నిస్తుందని పేర్కొన్నారు. ప్రతిరోజూ కనీసం 45-50 నిమిషాల యోగా,వ్యాయామం చేయాలని సూచించారు. దీనివల్ల రోజంతా ఉత్సాహంగా ఉండవచ్చని తెలిపారు.వ్యాయామంతో పాటు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పేర్కొన్నారు.

## ఉగ్ర నరసింహునీ సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం



హుజూర్ నగర్ (తెలంగాణ వాణి) హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలో స్వయంగా వెలసిన ఏకైక స్వామి శ్రీ పడగరాయి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి అన్ని జిల్లాలకు అన్ని ప్రాంతాలకు అన్ని గ్రామాలకు అతి సమీపాన ఉన్న ఆలయం మన లక్ష్మీనరసింహస్వామి ఆలయం .ఆ స్వామి సన్నిధిలో దాతల సహకారంతో ప్రతి శుక్రవారం క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ వారు నిర్వహిస్తున్నారు అన్నదానం దాత. గుర్రం సందీప్ రెడ్డి గోవిందపురం వాస్తవ్యులు అంబటి రామకృష్ణ నాగమణి దంపతులు దొండ పాడు వాస్తవ్యులు దొంగల వెంకటేశ్వర్లు ప్రమీల దంపతులు మల్లారెడ్డిగూడెం వాస్తవ్యులు సందర్భంగా వారు మాట్లాడుతూ నరసింహ స్వామి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం చేయడం ఎంతో గొప్ప పుణ్యం గా మేము భావించి మా సంపాదనలో నుండి స్వామివారి సన్నిధికి వచ్చే భక్తులకు అన్న ప్రసాదం పెట్టడం గొప్ప భాగ్యంగా భావిస్తున్నామని వారు తెలియజేశారు ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ స్వామివారి దయ . కరుణ కృపతో . భక్తులు తమ కోరికలు నెరవేర్చుకుని దాతలుగా అనేక రూపాలుగా ముందుకు వస్తున్నారు అదేవిధంగా భక్తులు ఆలయ అభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడవలసిందిగా ఆలయ కమిటీ వారు తెలియజేసారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు శాగం రెడ్డి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి పొనుగుపాటి వెంకటేశ్వరరావు కోశాధికారి గుర్రం చిన్న వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు తోడేటి సర్వయ్య.వీరవల్లి గురునాథం శంకరమ్మ.కోటేశ్వరరావు అమరోజ్ నాగరాజ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

# యోగాను జీవన విధానంగా మార్చుకోవాలి.

## కలెక్టర్ గరిమా అగ్రవాల్




రాజన్న సిరిసిల్ల (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) : ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని,అప్పుడే సంపూర్ణ శారీరక, మానసిక ఆరోగ్యం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ పిలుపునిచ్చారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆయుష్ విభాగం ఇతర శాఖల సంయుక్త భాగస్వామ్యంతో యోగాపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి,ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని నిర్వహించారు.

అనంతరం యోగా గురువు యోగాసనాలు వేయించి, ధ్యానం చేయించారు. ధ్యానం, యోగాసనాలతో కలిగే లాభాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత మార్చి 6వ తేదీన ప్రారంభించిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా జూన్ 12 వరకు జిల్లావ్యాప్తంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా రోగ నిర్ధారణ పరీక్షలు, వైద్య శిబిరాలు మరియు అవగాహన సదస్సులు విస్తృతంగా నిర్వహిస్తున్నామని అన్నారు.మన దేశం ప్రపంచానికి అందించిన పతంజలి యోగా విశిష్టతను గుర్తు చేస్తూ, ప్రతి ఒక్కరూ రోజుకు అరగంట నుండి గంట సమయం పాటు వ్యాయామం,యోగా సాధన చేయాలని కోరారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఇది రోజువారీ వృత్తి నిర్వహణలో పనితీరును మెరుగుపరుస్తుందని వివరించారు. ఎన్నో శారీరక రుగ్మతలు కేవలం యోగాసనాలు, ధ్యానం ద్వారానే నయమవుతాయని, యోగా అనేది ఒక వ్యాయామం మాత్రమే కాదని, అది ఒక ఉన్నతమైన జీవన విధానమని పేర్కొన్నారు.?యోగా నేర్చుకోవాలనుకునే వారి కోసం ప్రస్తుతం ఆన్‌లైన్‌లో ఎన్నో వీడియోలు, గురువులు అందుబాటులో ఉన్నారని, అదేవిధంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ఆయుష్ కేంద్రాల్లో కూడా ప్రత్యేక శిక్షణ మరియు అవగాహన కల్పిస్తారని తెలిపారు. వైద్యులు సైతం మందులతో పాటు యోగా, ప్రాణాయామం యొక్క ప్రాముఖ్యతను గుర్తిస్తున్నారని అన్నారు. అనంతరం ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌ను మరియు ఇతర ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, డీవైఎస్ఓ రాందాస్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తుల అరెస్ట్...

**డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలింపు**

**వివరాలు వెల్లడించిన డిఎస్పీ నాగేంద్రచారి**




రాజన్న సిరిసిల్ల,ఏప్రిల్ 10 (తెలంగాణ వాణి ప్రతినిధి) సిరిసిల్ల పట్టణం సుభాష్ నగర్ కి చెందిన ఎండి.సద్దాం వయస్సు 32,పాత బస్టాండ్ కి చెందిన ఎంబేరి ఆకాష్ వయస్సు 26,రాజీవ్ నగర్ కి చెందిన మరో బాలుడు ముగ్గురు కలసి గంజాయి తాగడానికి అలవాటు పడి మహారాష్ట్రలోని నాందేడ్ ప్రాంతానికి చెందిన గుర్తుతెలియని వ్యక్తుల నుండి గంజాయిని తీసుకువచ్చి సిరిసిల్ల పట్టణ పరిధిలోని కే - కన్వెన్షన్ హాల్ సమీపంలోని ఖాళీ ప్రదేశంలో సేవిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు గురువారం రోజున సాయంత్రం సమయంలో తనిఖీలు నిర్వహించగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారికి గంజాయి కిట్ల సహాయంతో పరీక్షలు నిర్వహించగా గంజాయి సేవించినట్లు నిర్ధారణ కాగా వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చగా తాము గంజాయి అలవాటు నుండి బయటపడాలని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, చికిత్స పొందేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుపగా ఎన్డిపీఎస్ యాక్ట్ ప్రకారం గౌరవ న్యాయస్థానం అనుమతితో వారిని సిరిసిల్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న డీ-అడిక్షన్ సెంటర్‌కు పంపడం జరిగిందని డిఎస్పీ తెలిపారు.గంజాయి సంబంధిత సమాచారం లేదా గంజాయి అలవాటుకు బానిసై మానలేని స్థితిలో ఉన్న వ్యక్తుల వివరాలు తెలిసిన పక్షంలో సమీప పోలీసులకు సమాచారం అందించండి.అట్టి వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించి, అవసరమైతే డీ-అడిక్షన్ సెంటర్‌కు పంపించి పునరావాసం కల్పించడం జరుగుతుందన్నారు. డిఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్.ఐ శ్రీకాంత్ సిబ్బంది ఉన్నారు.

## భార్య,ఇద్దరు పిల్లల మృతికి కారణమైన నిందుతుడు అరెస్ట్

**14 ఏళ్లుగా పరారీలో ఉన్న నిందితుడు**

**జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే**



రాజన్న సిరిసిల్ల,ఏప్రిల్ 10 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) : జిల్లాలో సంచలనం రేపిన భార్య, ఇద్దరు చిన్నారుల మృతికి సంబంధించిన కేసులో 14 ఏళ్లుగా పరారీలో ఉన్న నిందితుడు బోయిని ఆంజనేయులు ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే వెల్లడించారు.ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు 2007లో భాగ్యలక్ష్మిని వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు శ్రీనిధి (5), నైపున్య (2) ఉన్నారు. 2012లో భాగ్యలక్ష్మి మూడోసారి గర్భవతిగా ఉన్న సమయంలో, మళ్లీ అమ్మాయి పుడుతుందనే అనుమానంతో భర్తతో పాటు అత్తమామలు ఆమెను మానసికంగా, శారీరకంగా వేధించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వేధింపులను తట్టుకోలేక భాగ్యలక్ష్మి తన ఇద్దరు కుమార్తెలతో కలిసి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై అప్పట్లో కేసు నమోదు కాగా, నిందితుడు ఆంజనేయులు అప్పటి నుంచి పరారీలో ఉన్నాడు. కోర్టు అతనిపై నాన్ - బెయిలెబుల్ వారెంట్ జారీ చేసింది. జిల్లా టాస్కోర్స్, ముస్తాబాద్ పోలీసులు ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసి సాంకేతికత ఆధారంగా హైదరాబాద్ లో అదుపులోకి తీసుకొని నిందితుడిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. భాగ్యలక్ష్మి తల్లి ఎల్లవ్వ తన కూతురు మరియు మనవరాళ్లను మృతికి కారణమైన అంజనేయులును పట్టుకోవడంలో 14 సంవత్సరాల నుండి న్యాయం కోసం తిరుగుతున్నానని జిల్లా ఎస్పీ కి ఈ నెల 6 వ తేదీన ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన ఎస్పీ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి కేవలం మూడు రోజుల్లోనే నిందితుడు అంజనేయులను అరెస్ట్ చేయడం పట్ల బాధిత కుటుంబానికి న్యాయం జరిగే దిశగా వేగంగా ముందడుగు పడింది. ఈ సందర్భంగా ఎల్లవ్వ జిల్లా పోలీసుల తక్షణ స్పందనకు, నిందితుడిని త్వరగా పట్టుకోవడానికి కృషి చేసిన ప్రత్యేక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్, ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన



ధర్మారం: ఏప్రిల్ 10 (తెలంగాణ వాణి ) కరీంనగర్ మెడికల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం ధర్మారం మండలం చామనపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లోకేష్ బీరకాయల ఆధ్వర్యంలో వైద్య బృందం 150 మందికి పైన పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు, కార్పొరేట్ హాస్పిటల్ లో సైతం ప్రభుత్వ ఆరోగ్య శ్రీ, ఆరోగ్య భద్రత, ఈ హెచ్ఎస్ ఇన్సూరెన్స్ వంటి నగదు రహిత సేవలు అందుబాటులో ఉన్నట్లుగా తెలిపారు.ఉచిత వైద్య సేవలు అందించిన మెడికవర్ హాస్పిటల్ సిబ్బందికి గ్రామ సర్పంచి వేల్పుల రేవతి నాగరాజు అభినందనలు తెలిపారు. ఈ శిబిరంలో మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, మనోజ్, అజయ్, రఘు, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం

**అందరికీ అందుబాటులో సర్కారు వైద్యం**

**నంది మేడారంలో 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని**

**ప్రారంభించిన మంత్రి అడ్లూరి**



ధర్మారం (తెలంగాణ వాణి) పేద ప్రజలకు అవసరమైన వైద్యాన్ని అందించడం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మారం మండలం నాకు రాజకీయంగా జన్మనిచ్చిందని 2006లో జెడ్పీటీసీ గా గెలిపించారని, నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ధర్మారం మండలానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారంలో 30పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి తెలిపారు. ధర్మారం మండలంలోని అన్ని గ్రామాలకు సౌకర్యంగా ఉంటుందని మేడారంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేశామని మంత్రి తెలిపారు.

మండల ప్రజలు మేడారంలోని ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని మంత్రి కోరారు.ఆస్పత్రిలో వైద్యుల కొరత, మందుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య పనుల కోసం ప్రత్యేక ఏజెన్సీని ఏర్పాటు చేసి పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో పాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు క్రమం తప్పకుండా ఆసుపత్రిలో తనిఖీ చేసి ప్రజలకు అందుతున్న సేవలను గుర్తించాలని సూచించారు. ఆసుపత్రి నిర్మాణం కోసం స్థలం ఇచ్చిన దాతలను ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ అభినందించారు. ఈకార్యక్రమంలో నంది మేడారం సర్పంచి వీర్ పాల్,స్థలదాత నర్సింగరావు తో పాటు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం...




రాజన్న సిరిసిల్ల (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉచిత ఆయుర్వేద ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎంహెచ్వో డాక్టర్ రజిత ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయుర్వేద వైద్య విధానం ద్వారా ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా దీర్ఘకాలిక వ్యాధులను సైతం నయం చేసుకోవచ్చని తెలిపారు. ప్రకృతి సిద్ధమైన ఆయుర్వేద మందుల పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలని, ఈ శిబిరం ద్వారా అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా ప్రస్తుత కాలంలో జీవనశైలి మార్పుల వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేదం చక్కని పరిష్కారమని అన్నారు.? ఈ కార్యక్రమంలో పట్టణ వైద్యాధికారి డాక్టర్ రేఖ, జిల్లా డేటా మేనేజర్ కార్తీక్, వివిధ విభాగాల ఆయుష్ వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## డా"బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




ధర్మారం: ఏప్రిల్ 10 (తెలంగాణ వాణి ) డా"బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం ధర్మారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. అంబేద్కర్ సిద్ధాంతాలను జనంలోకి తీసుకువెళ్లాలని కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ బొమ్మగాని సతీష్ కుమార్, వైస్ చైర్మన్ లు ఎదుల్ల అంజయ్య, ఎండి బాబా, పిట్టల స్వరూప, కోశాధికారి సాగంటి కొండయ్య, సంయుక్త కార్యదర్శి దేవి లావణ్య, నాయకులు బొల్లి స్వామి, కాంపెల్లి రాజేశం, ఓరెం చిరంజీవి, పోలుదాసరి సంతోష్, కంశాని ఎల్లయ్య, ఎండి అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కాలి

### పాదయాత్ర చేపట్టిన అభిమాని లింగస్వామి



నాంపల్లి ( తెలంగాణ వాణి ప్రతినిధి) మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు లభించాలని కోరుకుంటూ ఆయన అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు వినూత్న రీతిలో తమ మద్దతును తెలుపుతున్నారు. ఇందులో భాగంగా ముష్టిపల్లి గ్రామానికి చెందిన ముష్టిపల్లి లింగస్వామి శుక్రవారం తన స్వగ్రామం నుండి ప్రముఖ శైవక్షేత్రమైన చెరువుగట్టు (జడల రామలింగేశ్వర స్వామి ఆలయం) వరకు పాదయాత్రను ప్రారంభించారు. లింగస్వామి ఈ పాదయాత్ర ముగింపులో చెరువుగట్టు చేరుకుని, మోకాళ్లపై గుట్ట ఎక్కి జడల రామలింగేశ్వర స్వామిని దర్శించుకోనున్నారు. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని అధిష్టానం మనసు మారాలని కోరుకుంటూ ఈ కఠినమైన మొక్కును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికూటి శేఖర్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఆధ్వర్యంలోచెల్లించుకోనున్నారు. ఘనంగా ప్రారంభమైన ముష్టిపల్లిలో జరిగిన ఈ పాదయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎరుకుల యాదయ్య, ఉపసర్పంచ్ దయ్యపాదయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముష్టిపల్లి సుధాకర్, నలగంటి సిద్ధార్థ, నలగంటి శ్రీకాంత్, కడారి ఈదయ్య, నల్లగాస్ ఈదయ్య, గుండెబోయిన వెంకటయ్య, దాసరి రాములు తదితర నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని లింగస్వామికి సంఘీభావం తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని గతంలో అధిష్టానం హామీ ఇచ్చిందని, ఆయన సేవలు పార్టీకి ఎంతో అవసరమని ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయపడ్డారు.

## మూడోరోజు ఆర్టిజన్ కార్మికులు సమ్మె



చౌటుప్పల్ (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి) రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ఆర్టిజన్ కార్మికులు మూడోరోజు చౌటుప్పల్ డివిజన్లో సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జేఏసీ తరఫున 1104 రాష్ట్ర నాయకులు కృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికుల ఏపీఎస్ఈబీ రూల్స్ వర్తించే వరకు సమ్మె విరమించేది లేదని అన్నారు. మహిళా కార్మికురాలు కృష్ణవేణి, అనిత, డివిజన్ చైర్మన్ విజయకుమార్, కన్వీనర్ పవన్ బాల శంకర్, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాంసాగర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



కొమురవెల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి) సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలో ని రాంసాగర్ గ్రామంలో , గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అక్కేనపల్లి రాజ్యలక్ష్మి మల్లారెడ్డి , ఉప సర్పంచ్ ఏసి రెడ్డి మల్లారెడ్డి మరియు వార్డు సభ్యుల ఆధ్వర్యంలో డాక్టర్ రాజేశ్వర్ ఎం.డి, డెంటల్ డాక్టర్ భావన (లలిత భవాని హాస్పిటల్) సహకారంతో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మంది గ్రామ ప్రజలు పాల్గొని తమ ఆరోగ్యాన్ని పరీక్షించించుకున్నారు. రోగులకు అవసరమైన బ్లడ్ టెస్ట్, షుగర్ టెస్ట్, ఈసీజీ వంటి ముఖ్యమైన వైద్య పరీక్షలు నిర్వహించి, సరైన మందులు మరియు వైద్య సూచనలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాంసాగర్ గ్రామ సర్పంచ్ అక్కేనపల్లి రాజ్యలక్ష్మి మల్లారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి వైద్య శిబిరాలు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ శిబిరాన్ని విజయవంతం చేసినందుకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీ వీణా, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, గ్రామ మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నియామకాల్లో వివక్షను సహించబోము మాదిగ న్యాయవాదులు



నల్గొండ ఏప్రిల్ 10( తెలంగాణ వాణి ప్రతినిధి )నల్గొండ జిల్లా మాదిగ న్యాయవాదుల సమావేశంలో మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీగతంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం బంధువుల జాడ పేరుతో రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా నల్గొండ మాదిగ న్యాయవాదుల సమావేశంలో మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు తెలంగాణ హైకోర్టు ఎక్స గవర్నమెంట్ ప్లీడర్ కొమ్ము ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలోని న్యాయశాఖ మొదలు జిల్లాలో గల అన్నీ ప్రభుత్వ శాఖల్లో మరియు బ్యాంకుల్లోను న్యాయవాదులచే చేపట్టే జీపీ , అజీపీ , అప్ , స్టాండింగ్ కౌన్సిల్స్ , పెనాల్టీ అడ్వకేట్స్ నియమాకాల్లో మాదిగ న్యాయవాదులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేస్తూ లేని పక్షంలో మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ ( మా ) రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రవీణ్ కుమార్ చీఫ్ అడ్వైజర్ లాయర్ మల్లన్న కార్యదర్శి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దోమలపల్లి శివకాంత్ జిల్లా అధ్యక్షులు ఏర్పుల కామేశ్వర్ దర్శనం నరసింహ రాష్ట్ర కార్యదర్శి బర్రె సైదులు రాష్ట్ర ట్రెజరర్ కట్టెల శివకుమార్ జిల్లా నాయకులు బరిగల నాగేష్ తిరిగి నరేష్ ప్రతాప్ సంకటి యాదగిరి వలిగొండ కార్తీక్ నవీన్ దున్న లింగస్వామి కొత్తపల్లి నగేష్ మామిడి వెంకటేశ్వర్లు సురేందర్ పందుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ జీ ఎఫ్ ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో పర్యావరణ హితంతో మట్టి కుండలు పంపిణీ

### ప్రపంచ హోమియోపతి డే వేడుకలు




కొత్తగూడెం (తెలంగాణ వాణి) పర్యావరణ హితాన్ని కాంక్షిస్తూ భద్రాద్రి జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఆదివాసీల గ్రామమైన మోకాళ్లగుంపులో వేసవి సందర్భంగా శుక్రవారం వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ఎస్ జీ ఎఫ్ ) భద్రాద్రి ఉమెన్స్ గిల్డ్ విభాగం ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండలం మోకాళ్ల గుంపు ఆదివాసీల గ్రామంలో ఆదివాసీ కుటుంబాలకు వేసవిలో ఎండతాపాన్ని అధిగమించుటకు , మట్టికుండలు పంపిణీ చేశారు. పుచ్చ కాయలు కూడా అందజేశారు. ప్రపంచ హోమియో దినోత్సవం సందర్భంగా ఎస్ జి ఎఫ్ ఉమెన్స్ గిల్డ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ నూరి మెహరున్నీసా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

డాక్టర్ నూరి మెహరున్నిసా మాతృమూర్తి గౌసియా, ఆమె కుమారుడి పుట్టినరోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమం చేశారు. ఎస్జీ ఎఫ్ జిల్లా కోర్డినేటర్ ఎం .జ్యోతిరాణి, ఎస్ జీ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లోగాని శ్రీనివాస్, రాష్ట్ర కో ఆర్డినేటర్ మహమ్మద్ ఖాసీం, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమళ్ల బ్రమ్మంచారి, ఆర్గనైజింగ్ కార్యదర్శి కళ్యాణి, జిల్లా కోశాధికారి సమ్మయ్య, ఎస్ జీ ఎఫ్ ప్రతినిధులు మహమ్మద్ నసీమ్ పాషా, గౌస్యా, చుంచు అంజమ్మ, పంచెల నాగభూషణం, శనగ రామచందర్ రావు, థామస్, ఆశా వర్కర్స్ శంకరమ్మ, యశోద తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి రాణి సారథ్యంలో ఉమెన్స్ గిల్డ్ మెంబెర్స్ ప్రముఖ వైద్యులు డాక్టర్ నూరిమెహరూన్నిసా, ఆమె మాతృమూర్తి ఏస్కె. గౌస్యా లకు ఘనంగా సన్మానం చేశారు.

## డ్రైవర్ల పనితీరును పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్



ఆదిలాబాద్, ఏప్రిల్ : 10 ( తెలంగాణ వాణి ప్రతినిధి ) పట్టణ మున్సిపాలిటీకి సంబంధించిన ట్రాక్టర్ డ్రైవర్లు మరియు చిన్న వాహనాల డ్రైవర్ల పనితీరును ఆకస్మికంగా పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ అదిలాబాద్ పట్టణంలోని ఫిల్టర్ బెడ్లో వాహనాల చెత్త నింపుకొని తీసుకువెళ్లిన తర్వాత కాలనీ నుండి ఒక్క ట్రిప్పు చెత్త తీసుకొని ట్రాక్టర్లను కానీ , ఆటోలను గానీ పార్కింగ్ చేసే సమయాన్ని ఆకస్మికంగా పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష , ఈ కారణంగా 10:15 నిమిషాల నుండే ట్రాక్టర్లను కొందరు డ్రైవర్లు ఒక్క ట్రిప్పు మాత్రమే కొట్టి పార్కింగ్ చేసి వెళ్లిపోవడాన్ని గమనించి ఆగ్రహించడం జరిగింది. మరోమారు ఇలాంటి ఇది పునరావృతం కాకుండా చూడాలని 10 గంటలకే వాహనాలను పార్కింగ్ చేస్తే పట్టణంలో చెత్తా ఎవరు తీసుకెళ్తారని ఆగ్రహించడం జరిగింది. మరోమారు ఇలా పునరావతరమైతే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జవాన్లను మరియు డ్రైవర్లను హెచ్చరించడం జరిగింది. పట్టణంలో కాలనీలో చెత్త అలాగే ఉండి ఒక్క ట్రిప్పు కొట్టి వాహనాలను పార్కింగ్ చేసి వెళ్తే ఉద్యోగంలో నుండి కూడా తొలగించడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు , మున్సిపల్ కమిషనర్ రాజు ,సానిటేషన్ ఎస్ఐ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో మెరిసిన ఆదిలాబాద్ ఆణిముత్యం



ఆదిలాబాద్, ఏప్రిల్ : 10 ( తెలంగాణ వాణి ప్రతినిధి ) దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో ప్రాణాలను పణంగా పెట్టి పోరాడే సైనికుల త్యాగాన్ని తన అక్షరాల్లో అద్భుతంగా ప్రతిబింబించిన ఆదిలాబాద్ జిల్లా విద్యార్థి కాంబ్లే రిషాంత్ జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందాడు. కేంద్ర రక్షణ శాఖ నిర్వహించిన ప్రతిష్టాత్మక 'వీరగాథ 5.0' పోటీలలో అతను తన ప్రతిభను చాటుకొని జిల్లా కీర్తిని దేశవ్యాప్తంగా చాటాడు. గాదిగూడ మండలం బుద్ధమహర్ గూడ అనే మారుమూల గ్రామానికి చెందిన రిషాంత్, సైనికుల వీరత్వాన్ని హృదయాన్ని కదిలించేలా కవిత్వంగా ఆవిష్కరించాడు. దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో వచ్చిన ఎంట్రీలలో అతని కవితలు ప్రత్యేకంగా నిలిచాయి. అతని ప్రతిభను గుర్తించిన కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి స్వయంగా అభినందిస్తూ ప్రశంసా పత్రంతో పాటు మెడల్ను అందజేశారు. జాతీయ స్థాయిలో మెరిసిన రిషాంత్ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,"మారుమూల గ్రామం నుండి వచ్చిన విద్యార్థి జాతీయ వేదికపై గుర్తింపు పొందడం జిల్లాకే గర్వకారణం. రిషాంత్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, డి ఈ ఓ రాజేశ్వర్, అధికారులు అజయ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ నేతల ముందస్తు అరెస్ట్



మంచిర్యాల, ఏప్రిల్ 10 (తెలంగాణ వాణి):హలో ముదిరాజ్–చలో గాంధీ భవన్ కార్యక్రమంలో భాగంగా గాంధీ భవన్ ముట్టడికి తరలి వెళ్లకుండా శుక్రవారం పట్టణానికి చెందిన పలువురు తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులను పట్టణ పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ, కోకా పేటలో గల భూమిపై ఉన్న ట్రస్ట్ ను రద్దు చేసి దానిని ముదిరాజ్ జాతికి అంకితం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మత్స్యశాఖ నిధుల దుర్వినియోగం పై సమగ్ర విచారణ నిర్వహించాలన్నారు. ముదిరాజ్ ల సమస్యలు పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టులతో బెదిరింపులకు పాల్పడటం సరైనది కాదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ముదిరాజ్ ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో పట్టణ ముదిరాజ్ సంఘం నెల్లి రాజలింగు, కట్ల శ్రీనివాస్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గరిగే సుమన్ ముదిరాజ్ ఉన్నారు.

## విద్యుత్ నిరవధిక సమ్మె కు టీఎన్జీవో సంఘీభావం




మంచిర్యాల,ఏప్రిల్ 10 (తెలంగాణ వాణి):విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిసన్, అన్మ్యాన్డ్, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె ప్రారంభించిన కార్మికుల మద్దతు కోసం టిఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి నిరవధిక సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా విద్యుత్ శాఖలో విధులు నిర్వర్తిస్తున్న 300 మంది అలాగే రాష్ట్రవ్యాప్తంగా 20వేల కార్మికులు తమ ప్రధాన డిమాండ్లుగా విద్యా అర్హతల ఆధారంగా ఆర్టిసన్ ఉద్యోగుల కన్వర్షన్, ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు, టీజీఎస్పీడీసీఎల్, టీజీఎస్పీడీసీఎల్లో అన్మ్యాన్డ్ వర్కర్లను ఆర్టిసన్లుగా విలీనం చేయాలని కోరారు. అలాగే 2016కు ముందు అర్హతలు కలిగి పనిచేస్తున్న ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను ఆర్టిసన్లుగా గుర్తించాలని, పీస్ రేట్ కార్మికులకు జీవో నంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, మంచిర్యాల జిల్లా యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, విద్యుత్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి



మందమర్రి టౌన్ ఏప్రిల్ 10 (తెలంగాణ వాణి విలేకరి ) బడుగుల ఆశా జ్యోతి జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలలో అన్ని వర్గాల ప్రజల పాల్గొ ని జయ ప్రదం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ మొయ్య రాంబాబు, కాంగ్రెస్ నాయకులు సోతుకు సుదర్శన్, సుందిల్ల రాజ య్య లు పిలుపుని చ్చా రు. శుక్రవారం ప్రెస్ క్లబ్ సమావేశం లో వారు మాట్లాడుతూ మహిళా హక్కులు,విద్య,సామాజి క హక్కుల కోసం కృషి చేసిన జ్యోతిరావు పూలే భారతదేశంలో గొప్ప సామాజిక సంస్కర్తగా నిలిచారని అన్నారు. దళితులు, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాడుతూ సమాజంలో సమానత్వా నికి పునాది వేశారని అన్నారు.సమాజహితం కోసం పాటుపడిన మహనీయుడు జ్యోతి రావు పూలే 199 వ జయంతి సందర్భంగా శనివారం సాయంత్రం ఆయన జీవిత చరిత్ర చలన చిత్రాన్ని పట్టణంలో ని మార్కెట్ ప్రదర్శించను న్నారని ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొండిల్ల శ్రీనివాస్, పాత వీరస్వామి,కనకం రవీంద ర్ ,నేరువట్ల శ్రీనివాస్,పల్లె నర్సింగ్, అయిందాల సారయ్య ,శనిగారపు కుమారస్వామి, మూడారపు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## హౌస్ లిస్టింగ్ ప్రక్రియ తప్పులు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలి

**కలెక్టర్ చిత్రా మిశ్రా**




కరీంనగర్:ఏప్రిల్ 10 (తెలంగాణ వాణి ప్రతినిది) జనాభా గణనలో భాగంగా చేపట్టనున్న హౌస్ లిస్టింగ్, విలేజ్ మ్యాప్స్ ఫైనలైజేషన్ ప్రక్రియ అధికారులు పకడ్బం దీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించా రు.శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జనాభా గణనలో భాగంగా చేపట్టనున్న హౌస్ లిస్టింగ్ ప్రక్రియపై ఆర్డీవోలు తహసి ల్దార్లతో సమీక్ష నిర్వహిం చారు.ఈ సందర్భంగా అధికారులకు పలు సూచన లు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హౌస్ లిస్టింగ్ విలేజ్ మ్యాప్స్ ఫైనలైజేషన్ ప్రక్రియను పక్కాగా నిర్వహించాల న్నారు.ఒక ప్రణాళిక ప్రకారం అధికారులు ప్రక్రియ నిర్వహిం చాలని ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్త వహించా లన్నారు.150 నుంచి 200 ఇండ్ల వరకు ఒక ఎన్యుమ రేటర్ ను నియమించాలని 800 ఇండ్లకు ఒక బ్లాక్ గా విభజించాలన్నారు.ఈ ప్రక్రియపై పూర్తిస్థాయిలో ఎన్యూమరేటర్లకు సూపర్వై జర్లకు తగిన శిక్షణ అందించా లన్నారు.పూర్తిస్థాయిలో వారిని సంసిద్ధులను చేయా లని సూచించారు.హౌస్ లిస్టింగ్ ప్రక్రియ మే 11 నుంచి ఏప్రిల్ 9వ తేదీ వరకు సాగు తుందన్నారు.ఆర్డీవోలు తహసిల్దార్లు ప్రత్యేక దృష్టితో ఈ ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలన్నారు.ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం ఈ ప్రక్రియ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సెన్సెస్ డిపార్ట్మెంట్ జాయింట్ డైరెక్టర్ సుబ్బరాజు అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ ఆర్డీవోలు కే. మహేశ్వర్,ఎస్.రమేష్ బాబు ఇన్చార్జి సిపిఓ రామ్ దత్తారెడ్డి డిపిఓ జగదీశ్వర్ తో పాటు తహసిల్దార్లు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ లోకి మధ్య దళారులను అనుమతించదు

**- కొర్రీలు పెట్టి మొక్కజొన్నలను రిజెక్ట్ చేయొద్దు**

**-సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్**




జనగామ:ఏప్రిల్10(తెలంగాణ వాణి ప్రతినిధి) (స్టే)ఘనపూర్ వ్యవసాయ మార్కెట్లో మొక్కజొన్న కొనుగోలులో మధ్య దళారులను అనుమతించొద్దని,కుంటిసాకులు చూపి కొర్రీలు పెట్టొద్దని,రైతులను ఇబ్బందుల పాలు చేయొద్దని సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ వ్యవసాయ మార్కెట్ అధికారులను డిమాండ్ చేశారు.ఈరోజు ఆయన స్టేషన్ ఘనపూర్ మార్కెట్లో ఉన్న ధాన్యాన్ని పరిశీలించారు. గత మూడు రోజుల క్రితం మా పార్టీ బృందం అధికారులకు,స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి సమస్యను తీసుకపోయిన తరువాతనే కొనుగోలులో వేగం పెరిగినట్లు ఆయన ఆ ప్రకటనలో తెలియజేశారు.

# రైతుల అభివృద్దే రాష్ట్ర అభివృది

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



జగిత్యాల: ఏప్రిల్ 10 (తెలంగాణ వాణి ప్రతినిధి) రైతుల అభివృద్దే రాష్ట్ర అభివృద్ధి అని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. కోరుట్ల, మెట్ పెల్లి మార్కెట్ కమిటీ సెంటర్లలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని రైతులు తమ పంటను సంబంధిత కొనుగోలు కేంద్రంలో మద్దతు ధర వద్ద అమ్ముకోవాలని కోరారు.రైతులు పండించిన మొక్కజొన్న పంటలకు ప్రభుత్వం తగిన మద్దతు ధర 2400 రూపాయలు కల్పిస్తూ, ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని, మధ్యవర్తులు లేకుండా నేరుగా తమ పంటను విక్రయించాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రైతుల సంక్షేమం మా ప్రాధాన్యత అని తెలిపారు.ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వాల లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం ప్రతి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, రైతులకు లాభదాయకమైన విధానాలను అమలు చేస్తూ, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఈరోజు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించుకున్నామని మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాల ని తెలిపారు. తూకం, నిల్వ, చెల్లింపుల ప్రక్రియలను వేగవంతంగా నిర్వహించి, రైతులకు సకాలంలో నిధులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ పంటను శుభ్రంగా, తేమ శాతం ప్రమాణాలకు అనుగుణంగా తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ అధికారులు, తహసీల్దార్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## బడ్జెట్ విడుదలచేసి బకాయి వేతనాలు చెల్లించండి

**-మంత్రి సీతక్కకు డైలివేజ్ వర్కర్స్ యూనియన్ వినతి**



కొత్తగూడెం (తెలంగాణ వాణి) గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయాలని, రు. 33కోట్ల బడ్జెట్ విడుదలచేసి బకాయి వేతనాలు చెల్లించాలని,రు. 26వేలకనీసవేతనంతో టైం స్కేల్ అమలు చేయాలని కోరుతూ మ తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు, జేఏసీ ఆధ్వర్యంలో గ్రామీనాభివృద్ధి,స్త్రీశిసుసంక్షేమశామంత్రి,సీతక్కకి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జెఏసిజిల్లా కన్వీనర్, సీఐటీయూ జిల్లాఅద్యక్షులు కె.బ్రహ్మాచారి. మాట్లాడుతూ డైలీ వేజ్ వర్కర్లకు టైం స్కేల్ అమలు చేయాలని కోరారు. ఒక్కొక్క జిల్లాలో మూడు నుండి 12 నెలల వేతనాలు బకాయి ఉన్నాయని ఈ బకాయి వేతనాలు చెల్లించాలని కోరారు. రంగారెడ్డి, నల్గొండ, నాగర్ కర్నూల్, జిల్లాలలో వేతనాలకు బడ్జెట్ ఉన్నప్పటికీ ట్రెజరీ అధికారులు బిల్లులను తిరస్కరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా దీనివల్ల కార్మికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. తక్షణమే ట్రెజరీ అధికారులతో మాట్లాడి బిల్లులను ఆమోదింప చేయాలని మంత్రిని సిఐటియు జేఏసీ కోరింది. 45 రోజుల సమ్మె సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, తగ్గించి వేసిన జీతాల ఏరియర్స్ ను చెల్లించాలని వేసవి సెలవులకు సంక్రాంతి దసరా సెలవులకు పూర్తి జీతం చెల్లించాలని అధికారులను కోరారు. ఈ సమస్యలపై స్పందించిన మంత్రిసీతక్క సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. రు.33 కోట్ల అదనపు బడ్జెట్ కోసం ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపామని ఏప్రిల్ మొదటి వారంలో బడ్జెట్ వస్తుందని, బకాయి వేతనాలు మొత్తం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. టైం స్కేలు ఇతర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి సిఫార్సులు చేస్తామని కార్మికులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో డైలీ వర్కర్స్ యూనియన్ నాయకులు సేవియా పాల్గొన్నారు.

**= గిరిజన అవుట్సోర్సింగ్ వర్కర్ల సమస్య పై**

గిరిజన సంక్షేమ శాఖ ఔట్సోర్సింగ్ వర్కర్లకు రు. 15,600 వేతనం చెల్లించాలిని సిఐటియు నాయకులు కోరారు.

గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ వర్కర్లకు రు.15,600 జీవో 60 ప్రకారం వేతనం చెల్లించాలని సిఐటియు గిరిజన సంక్షేమ శాఖ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంత్రిసీతక్కని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఎటునాగారం ఐటీడీఏ పరిధిలో రు.15600 ఇస్తుండగా భద్రాచలం ఐపిడిఏ పరిధిలోరు.10,780 మాత్రమే ఇస్తున్నారని ఇది చాలా అన్యాయమని ఈ సమస్యను పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి తీసుకెళ్లారు. మంత్రి ని కలిసిన వారిలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా సహాయ కార్యదర్శి కే సత్య తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఇన్స్పైర్ అవార్డు సాధించిన గీతాంజలి విద్యార్థి



నర్సంపేట: ఏప్రిల్ 10(తెలంగాణ వాణి ప్రతినిధి) గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్టరీ సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ వారు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో వివిధ రకాల నమూనాలను విద్యార్థులు రూపొందించి నేటి యువతరం సత్తాను చాటుతున్నారు. అందులో భాగంగా నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి ఎస్.డి. ఆసిఫ్ రూపొందించిన నమూనా స్నేక్ వైబ్రేట్ స్టిక్ ఇన్స్పైర్ ప్రాజెక్ట్ డిస్టిక్ లెవెల్ లో అర్హత సాధించింది.అందుకు గాను ప్రాజెక్టు రూపొందించడానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పదివేల పారితోషకం తో పాటు ప్రశంసా పత్రం అందించి విద్యార్థి చేసిన కృషిని అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో మాట్లాడిన గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు , ప్రతిభ కొలమానం అంటూ ఉండదని అది ఏ విద్యార్థిలోనైనా ఉంటుంది, అని ఏదో ఒకటి సాధించాలనే తపన నుండి అది బయటపడి విద్యార్థులను ఉన్నత శిఖరాలను చేరుస్తుందని తెలియజేస్తూ మునుముందు డిస్టిక్ లెవెల్ నుండి స్టేట్ లెవెల్ కి నీ నమూనా చేరాలని విద్యార్థిని ఆశీర్వదించారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎన్ రాజేష్ గ మాట్లాడుతూ.... చిన్న చిన్న మనసులలో ఎన్నో పెద్ద పెద్ద ఆలోచనలు ఉంటాయని వాటిని ఆచరణలో పెడితే అవి అత్యంత అద్భుతాన్ని ఆవిష్కరిస్తాయని తెలియజేయడానికి ఇది ఒక ఉదాహరణ అని చెప్పారు ఒక విషయం పట్ల అవగాహన ఎంత సాధించినా దాన్ని ప్రదర్శించడం కూడా అంతే కష్టమైనదని దాన్ని సాధించడమే విజయమని అదే వారి అభివృద్ధికి నాంది అని తెలిపారు.పాఠశాల ఉపాధ్యాయ మరియు తల్లిదండ్రుల సహకారం వల్లే నేను ఈ విజయం సాధించాను అని విద్యార్థి తెలపడం ఎంతో అభినందనీయం అని ఆయన అన్నారు.ఈ వయసులోనే మీలో నిద్రాణమై ఉన్న ఆలోచనలకు పదును పెడితే జీవితం ఆనందమయం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సైన్స్ అధ్యాపకులు మన చుట్టూ ఉన్న మన ప్రతినిత్యం చేస్తున్న పనుల్లో సైన్స్ దాగుందని దాన్ని గమనించగలిగితే ఇలాంటి ఇంకా ఎన్నో గొప్ప ఆవిష్కరణలు చేయగలుగుతారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు విజయం సాధించిన ఆసిఫ్ ని వారి కరతాల ధనులతో అభినందించారు.

## మొక్కజొన్న రైతులకు మద్దతుగా ప్రజా ప్రభుత్వం

**- కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**జగిత్యాల** రబీ సీజన్ లో రైతులు పండించిన మొక్కజొన్న పంటకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వం డీసీ ఎంఎస్ ల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ధర్మపురి వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రైతులు ధర్మపురి నియోజకవర్గంలో 25శాతం అధికంగా మొక్కజొన్న సాగు చేశారని అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి, వెల్గటూర్, బుగ్గారం, గొల్లపల్లి, పెగడపల్లి మరియు ఎండపల్లి మండలాల్లో సీజన్ లో 4898 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారని మంత్రి తెలిపారు. ఆరు మండలాల్లో సుమారుగా 1.46 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని మంత్రి తెలిపారు. రైతులు పెద్ద ఎత్తున పంట సాగు చేసిన నేపథ్యంలో రైతులకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వం మెక్కజోన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. రైతులు పండించిన పంటను దళారులు క్వింటాలుకు రూ. 1600 మాత్రమే చెల్లించి కొనుగోలు చేస్తున్నారని మంత్రి వివరించారు. రైతులకు మద్దతు ధర అందించాలని ప్రజా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని మంత్రి తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నలు విక్రయించి క్వింటాలుకు రూ. 2400 మద్దతు ధర పొందాలని మంత్రి కోరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు రైతుల సమస్యలు పట్టించుకోలేదని మంత్రి అన్నారు. ధాన్యం కొనుగోలు లో క్వింటాల్ కు నాలుగు కిలోల కోత విధించారని మంత్రి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాలుగా ఎలాంటి కోత లేకుండా రైతులు పండించిన పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana



# పోలీసు స్టేషన్ చేరిన పిల్లి లొల్లి

**లాలాగూడ:** పిల్లిపోరు ఓ సీఐ మెడకు చుట్టుకున్నట్టైంది. దొంగలించిన పిల్లిని తెచ్చివ్వాలంటూ ఓ వ్యక్తిపై బాధిత మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే తన చేయి కరిచి పరారైందని సదరు వ్యక్తి పోలీసుల ఎదుట వాపోవడంతో లాలాగూడ సీఐకి ఎటూ తేల్చుకోలేని పరిస్థితి ఎదురైంది. వివరాల్లోకి వెళితే.. లాలాగూడలో ఓ ఇంటి ముందు ఉన్న ఓ పెంపుడు పిల్లిని బైక్పై మొక్కలు విక్రయించుకునే వ్యక్తి తస్కరించేందుకు ప్రయత్నించాడు. అయితే ఆ పిల్లి అతని చేతిని కొరికి పారిపోయింది. కాసేపటికి ఇంటి యజమానురాలికి పిల్లి కనిపించకపోవడంతో సీసీ పుటేజీలను పరిశీలించింది. పిల్లిని ఎత్తుకెళ్లిన వ్యక్తిని బైకు నంబరు ఆధారంగా గుర్తించి లాలాగూడ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఎట్టకేలకు చింతల్లో ఉంటున్న ఆ వ్యక్తిని పట్టుకు న్నారు. సీఐ బాధితురాలిని, పిల్లిని ఎత్తుకెళ్లిన వ్యక్తిని అరగంట పాటు విచారించారు. అయితే, బాధితురాలు తన పిల్లిని తనకు తెచ్చివ్వాలని సదరు వ్యక్తిపై కోపంతో ఊగిపోయింది. పిల్లి చక్కగా కనిపించడంతో దగ్గరకు తీసుకునే ప్రయత్నం చేస్తే, అది తన చేతిని కొరికి పారిపోయిందని, తాను ఎక్కడి నుంచి తేవాలంటూ అతను వాదించాడు. ఎంతకీ విషయం కొలిక్కి రాకపోవడంతో సీఐ తల పట్టుకున్నారు. చివరికి సీఐ గదిలోనే తనను మన్నించాలంటూ మొక్కలు విక్రయించే వ్యక్తి బాధితురాలి కాళ్లు మొక్కేందుకు ప్రయత్నించాడు. సీఐ ఇద్దరికీ సర్ది చెప్పి సదరు వ్యక్తికి వార్నింగ్ ఇచ్చి పంపేశారు.

# నిరవధిక సమ్మెలోకి ఆర్టిజన్లు

- స్వచ్ఛందంగా విధుల బహిష్కరణ - సర్కిల్, డివిజన్ ఆఫీసుల ఎదుట దీక్షలు
- మద్దతిచ్చిన కార్మిక, ఇంజినీర్ల సంఘాలు - రెగ్యులర్ చేయాలని కార్మికుల డిమాండ్
- సమ్మెతో థర్మల్ ప్లాంట్లపై తీవ్ర ప్రభావం

విద్యుత్తు సంస్థల్లో పనిచేసే కార్మికులు.రెగ్యులరైజ్ సహా ఆర డిమాండ్లు సాధించుకునేందుకు కార్మికు లు నిరవధిక సమ్మెకు దిగి జంగ్ సైరన్ మోగించారు. మూడవ వరోజు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్మికులు స్వచ్ఛందంగా విధుల ను బహిష్కరించారు. విద్యుత్తు ఉత్పత్తి కేంద్రా లు, సర్కిల్, డివిజన్ కార్యాలయాల ఎదుట దీక్షల్లో పాల్గొన్నారు. ట్రాన్స్‌కో, జెన్‌కో, ఉత్తర డిస్కమ్, దక్షిణ డిస్కమ్‌లో పనిచేసే కార్మికులు ఎక్కడికక్కడ ఆందోళనలకు దిగారు. తొమ్మిది కార్మిక సంఘాలు ఏకమై, జేఏసీగా ఉద్యమానికి శ్రీకారం చుట్టగా, ఇతర కార్మిక సంఘా లు, ఇంజినీర్ల సంఘాలు సమ్మెకు మద్దతు ప్రకటించాయి. ఆర్టిజన్ వద్దు.. కన్వర్షన్ ముద్దు'.. 'విద్యుత్తు సంస్థల యాజమాన్య మొండివైఖరి నశించాలి' అంటూ నినదించారు. దీంతో విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లు, పలు కార్యాలయా ల్లో సేవలకు అంతరాయం కలిగింతుందని అన్నారు. బయట ప్రైవేట్ వ్యక్తులకు ఒక్కొక్కరికి 1000 రూపాయలు చెలించి పనులు చేపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సంస్థలో అవగాహన లేని వాళ్లను తీసుకొచ్చి పనులు చేపిస్తే వారికి ప్రమాదం జరుగుతే ఎవరూ బాధ్యులని అధికారులను పై మండిపడుతున్నారు.

# అంబేద్కర్ జయంతి పోస్టర్ల విడుదల

**హైదరాబాద్** తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఅంబేద్కర్ 135వ జయంతి (ఏప్రిల్ 14, 2026) వేడుకలను మూసారాం బాగ్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నాయి. ఈ సందర్భంగా మలక్ పేటలో అసోసియేషన్ అధ్యక్షుడు కూరేళ్ల మహేష్ కుమార్ పోస్టర్లను ఆవిష్కరించారు. మాట్లాడుతూ సబ్బండ వర్గాల హక్కులకై జీవితాంతం పోరాడిన మహానేత అంబేద్కర్ అని అన్నారు. ఏప్రిల్ 14న మూసారాం బాగ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే జయంతి ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండి పెద్దఎత్తున తరలిరావాలన్నారు.ప్రతి ఒక్కరూ అంబేద్కర్ మార్గాన్ని అనుసరించి, వారు చూపిన బాటలో నడవాలని సూచించారు. ఈ మహనీయుల ఆశయాలను స్మరించుకుంటూ విద్యార్థులలో చైతన్యం నింపే కార్యక్రమాలు చేపట్టనున్నామని వివరించారు

# రాష్ డ్రైవింగ్‌తో ఇసుక ట్రాక్టర్ల రోతన

- కాలనీవాసుల ఆగ్రహం- రోడ్డు పై స్తంభాలు, మొద్దులు పేర్చి వినూత్న నిరసన
- దుమ్ము-ధూళితో పిల్లలు, వృద్ధులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆరోపణ
- అనుమతికి మించి ట్రిప్పులు? - అక్రమ రవాణాపై కాలనీవాసుల విమర్శలు
- సంతకాల సేకరణతో తహసిల్దార్, పోలీసులకు వినతిపత్రం ఇవ్వనున్న ప్రజలు





**వికారాబాద్** తాండూరు పట్టణంలోని వార్డు నెంబర్ 17 పరిధిలోని పాత తాండూరు గడీ ప్రాంతంలో ఇసుక ట్రాక్టర్ల రాష్ డ్రైవింగ్‌పై కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజూ వందల సంఖ్యలో వెళ్లే ఇసుక ట్రాక్టర్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ట్రాక్టర్లు అధిక వేగంతో వెళ్తుండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు రోడ్డుపై నడవడానికి కూడా భయపడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో కాలనీవాసులు రోడ్డుపై స్తంభాలు, మొద్దులు పేర్చి నిరసన వ్యక్తం చేశారు.ఇసుక ట్రాక్టర్ల కారణంగా ఎగిసే దుమ్ము, ధూళి ఇళ్లలోకి చేరుతుండటంతో ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు.ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కేవలం రెండు ట్రాక్టర్లకు మాత్రమే అనుమతి ఇచ్చినప్పటికీ, ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఒక్కో ట్రాక్టర్ పదుల సంఖ్యలో ట్రిప్పులు చేస్తున్నాయని కాలనీవాసులు ఆరోపించారు. ఇది పూర్తిగా అక్రమ రవాణా అని విమర్శించారు.రోజూ ఇక్కడి నుంచి వెళ్లే ట్రాక్టర్ల సంఖ్య చూస్తే, రాష్ట్రంలోని అన్ని ఇందిరమ్మ ఇళ్లను నిర్మించవచ్చని స్థానికులు ఎద్దేవా చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ కాలనీలో ఇసుక ట్రాక్టర్ల రాకపోకలను నియంత్రించాలని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాలనీవాసులు సంతకాల సేకరణ చేపట్టి, తహసిల్దార్ మరియు పట్టణ పోలీసులకు వినతిపత్రం అందించేందుకు సిద్ధమవుతున్నారు

## ఇండస్ట్రియల్ పార్క్ నిర్వాసితులకు

# అండగా వుంటాం



**హుస్నాబాద్** హుస్నాబాద్ ఇండస్ట్రియల్ పార్క్ లో భూమిని కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారుహుస్నాబాద్ సమీకృత కార్యాలయ సముదాయం లోని మీటింగ్ హాల్ లో టిజీఐఐసి ఇండస్ట్రియల్ పార్క్ లో వలన భూమి కోల్పోతున్న అక్కన్న పేట మండలం చౌటపల్లి, జనగామ, తోటపల్లి గ్రామాల రైతులతో భూ సేకరణ ప్రక్రియ గురించి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. హుస్నాబాద్ నియోజకవర్గంలో అక్కన్న పేట మండలంలో చౌటపల్లి, జనగాం, తోటపల్లి గ్రామాల్లో దాదాపు 124 ఎకరాలు భూమి టిజీఐఐసి కి అందించి ఇండస్ట్రియల్ పార్క్ గా అభివృద్ధి చేసి ఈ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపనతో ప్రాంత యువతకు ఉద్యోగ ఉపాధి లభిస్తుందని ప్రాంత అభివృద్ధి కోసం భూమిని ఇవ్వడానికి అందరూ సహకారం అవసరం అని తెలిపారు. మీప్రజావసరాల కోసం భూమిని త్యాగం చేస్తున్న మీకు ప్రభుత్వ తరపున దక్కాల్సిన నష్టపరిహారం త్వరగా అందేలా చూస్తామని భూమిని త్వరగా అందించేందుకు రైతులు ముందుకు రావాలని సూచించారు. ప్రభుత్వ నియమావళి ప్రకారం అందరికీ ఆమోద యోగ్యమైన పరిహారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామ్మూర్తి, తహసిల్దార్లు తదితరులు ఉన్నారు.

# పోలీస్ శాఖలో రూ.1.40 కోట్ల జీతాల కుంభకోణం

## - ఒక పోలీసు ఉద్యోగి పై కేసు నమోదు

**కరీంనగర్** పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మరణించిన సిబ్బంది పేర్లతో జీతాలు డ్రా చేస్తూ ప్రభుత్వ ధనాన్ని కాజేస్తున్న భారీ కుంభకోణాన్ని అధికారులు వెలికితీశారు. సుమారు రూ.1,40,18,308 మేర నిధుల దుర్వినియోగం జరిగినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ విచారణలో తేలింది.గతంలో పే-సెక్షన్‌లో పనిచేసిన ఒక పోలీసు ఉద్యోగి మరణించిన ముగ్గురు కానిస్టేబుళ్ల ఎంప్లాయీ ఐడీలను ఉపయోగించి, ఐఎఫ్ఎమ్ఐఎస్ పోర్టల్‌లో ఇతరుల పేర్లను చేర్చారు. నిందితుడు ప్రైవేట్ బ్యాంకుల్లో నకిలీ ఖాతాలు తెరిచి, తన వ్యక్తిగత మొబైల్ నంబర్లను అనుసంధానించడం ద్వారా 2022 నుండి 2026 వరకు ప్రభుత్వ జీతాల సొమ్మును అక్రమంగా పొందారు.అక్రమంగా వచ్చిన సొమ్ముతో పర్సనల్ లోన్లు పొందడమే కాకుండా, నగదును వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నట్లు గుర్తించారు.ఈ ఘటనపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు బాధ్యుడైన పోలీసుఉద్యోగిపై కరీంనగర్ ఎ-టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాంచందర్ రావు తెలిపారు. ఇంకా ఎవరెవరికి ఈ ఘటనతో సంబంధాలు ఉన్నాయని అంతర్గత విచారణ జరుపుతున్నామని, పూర్తి విచారణ జరిపి బాధ్యులైన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.

# సోషల్ మీడియాలో నకిలీ ప్రొఫైల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు,
- సోషల్ మీడియాలో తెలిసిన వ్యక్తుల నుండి డబ్బులు "అత్యవసరం" అంటూ డబ్బులు అడిగితే వెంటనే స్పందించకండి
- ముందుగా ఫోన్ చేసి నిర్ధారించుకోండి.



– సామాజిక మాధ్యమాల్లో అకౌంట్ల ప్రొఫైల్‌ను లాక్ చేసి ఉంచడం మరింత భద్రతకు మంచిది సాంకేతికత పెరుగుతున్న కొద్దీ కొత్త రకాల మోసాలు వెలుగులోకి వస్తున్నాయని, కొందరు సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ అకౌంట్లకు నకిలీ ప్రొఫైల్స్ సృష్టించి ప్రజలను మోసం చేస్తున్నారని ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. ఈ తరహా నేరాలకు పాల్పడుతున్న వారు ముందుగా ఫేస్‌బుక్‌లోకి ప్రవేశించి, ప్రైవసీ సెట్టింగ్స్ లేని ఖాతాల వివరాలను సేకరించి, ఆ వ్యక్తుల పోస్టులు మరియు గుర్తింపు పరిశీలిస్తారు. అనంతరం ఆ ఖాతాల్లో ఉన్న ఫోటోలను డౌన్‌లోడ్ చేసి, వాటిని ప్రొఫైల్ ఫోటోలుగా ఉపయోగించి నకిలీ ఖాతాలు సృష్టిస్తారు. తర్వాత ఆ నకిలీ ఖాతాల ద్వారా ఫ్రెండ్స్ లిస్టులో ఉన్న వారికే మళ్లీ ఫ్రెండ్ రిక్వెస్టులు పంపుతారు. దీనివల్ల, ఎదుటి వారు అదే వ్యక్తి మరో ఖాతా తెరిచారని భావించి ఆ రిక్వెస్టులను అంగీకరిస్తున్నారని ఎస్పీ గారు తెలిపారు.తర్వాత ఆ నకిలీ ఖాతాలను వినియోగిస్తూ కొన్నాళ్లు కొత్త ఫ్రెండ్స్‌తో చాటింగ్ చేసి, అనంతరం వివిధ కారణాలు చెబుతూ తమకు అత్యవసరంగా కొంత డబ్బు కావాలని, కొన్ని గంటల్లోనే తిరిగి ఇస్తామని చెప్పి తెలిసిన వారిని ఆన్‌లైన్ చెల్లింపు యాప్‌లకు డబ్బులు పంపాలని కోరుతున్నారని తెలిపారు. ఆ సందేశాలను నమ్మి నిజంగా అవసరమై డబ్బులు అడుగుతున్నారనే భావనతో వారు చెప్పిన ఆన్‌లైన్ చెల్లింపు యాప్‌లకు డబ్బులు పంపితే, వాటిని సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్నారని, కాబట్టి ఫేక్ ప్రొఫైల్ మోసాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఫేసుబుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ అకౌంట్ ల ద్వారా డబ్బులు అడిగితే సంబంధిత వ్యక్తులకు ఫోన్ చేసి నిర్ధారించుకోవాలి లేదా పోలీసులకు సమాచారం అందించాలి లేదా హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లిలిలి.ఇ.ఎవతీఇతీతిఎవ.ఐనీల.తిని లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

# నకిలీ హాల్ టికెట్లు ఇచ్చిన కాలేజీ

## - కేసు నమోదు..ఒకరి అరెస్టు

**గుంటూరు** విద్యార్థులు కు జే ఈ ఈ ఎగ్జామ్ లో ఫేక్ హాలిటికెట్లు ఇచ్చిన ఆక్స్ఫర్డ్ కాలేజ్ సిబ్బంది పై కేసు నమోదయింది. తమ వద్ద లక్షలు రూపాయలు తీసుకుని మోసం చేశారాని విద్యార్థులు తల్లిదండ్రులు.పోలీసులకు పిర్యాదుచేసారు. సెక్షన్.420.120(బి) 506.509.465.467 కేసు నమోదుఅయింది. ఆక్స్ఫర్డ్ డీన్ మురళి కృష్ణ పిఏ జూజీ మూర్తిని పట్టాభి పురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మొత్తం ఈ కేసులో యాజమాన్యం ప్రిన్సిపాల్.డీన్., సి ఈ వో .సిబ్బంది ఐదుగురు పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఆక్స్ఫర్డ్ కాలేజ్ విద్యార్థుల భవిష్యత్ పై విద్య శాఖ మంత్రి లోకేష్ ఆరా తీసారు. ఫేక్ హాలిటికెట్ ల ఘటన పై కలెక్టర్ సాయికాంత్ వర్మ సిరియస్ అయ్యారు. చంద్రమౌళి నగర్ లో ఉన్న ఆక్స్ఫర్డ్ కాలేజ్ పర్మిషన్ లేదని విద్యాశాఖ అధికారులు విచారణలో వెల్లడించారు.

# పోలీసు శాఖ ప్రతిష్టను చాటిచెప్పండి

- హోంగార్డులకు రీజియన్ కమాండెంట్ పిలుపు.
- తమిళనాడు ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి.
- ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూనే మెరుగైన సేవలు అందించాలి.
- మదనపల్లిలో ఘనంగా హోంగార్డుల పరేడ్..
- పాల్గొన్న కమాండెంట్ . యం. మహేష్ కుమార్



**మదనపల్లి,** పోలీసు వ్యవస్థలో హోంగార్డుల సేవలు అత్యంత కీలకమని, విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ శాఖ ప్రతిష్టను పెంచేలా పని చేయాలని రాయలసీమ రీజియన్ హోంగార్డ్స్ కమాండెంట్ ఎం. మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మదనపల్లిలోని బి.టి. కళాశాల పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా స్థాయి హోంగార్డులకు ప్రత్యేక పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కమాండెంట్ పరేడ్ లో హోంగార్డుల గౌరవ వందనాన్ని స్వీకరించి, సిబ్బంది పనితీరును తనిఖీ చేశారు.ఎన్నికల విధులే పరమావధి:త్వరలో తమిళనాడులో జరగనున్న సాధారణ ఎన్నికల విధులకు వెళ్లే హోంగార్డులకు ఆయన ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు. పరాయి రాష్ట్రంలో విధులు నిర్వహించేటప్పుడు అత్యంత ఓర్పుతో ఉండాలని, ఓటర్లతో మర్యాదగా ప్రవర్తిస్తూనే నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న మెళకువలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ జిల్లా పోలీసు యంత్రాంగానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఆరోగ్యమే మహాభాగ్యం:సవాళ్లతో కూడుకున్న పోలీసు ఉద్యోగంలో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదని కమాండెంట్ స్పష్టం చేశారు. "మీరు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజానికి సమర్థవంతంగా సేవ చేయగలరు" అని పేర్కొన్నారు. అలాగే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, ప్రయాణాల్లో జాగ్రత్తలు వహిస్తూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్ వ్యక్తి గత ఇన్స్యూరెన్స్ లు కలిగి ఉండాలని సూచించారు.సమస్యల పరిష్కారానికి 'దర్బార్':అనంతరం నిర్వహించిన 'దర్బార్'లో హోంగార్డులు తమ సమస్యలను కమాండెంట్ దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ.. సమస్యలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే వెంటనే సబ్ డివిజన్ ఇంచార్జీలకు లేదా రిజర్వ్ ఇన్స్పెక్టర్‌కు తెలపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ డి. ఏడుకొండల రెడ్డి, హోంగార్డ్స్ డీఎస్పీ కె.బి.వి. ప్రసాద్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కె. సురేష్ కుమార్ రెడ్డి, ఆర్ఎస్ఐలు ఏ. శ్రీనివాస్, జి.రవి, హోంగార్డ్స్ ఇంచార్జీలు మరియు పెద్ద సంఖ్యలో హోంగార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## హర్యానాలో గుడివాడకు చెందిన

# టేకి దారుణ హత్య



**చండీఘడ్** హర్యానలో గుడివాడకు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ బండ్ల రుషికేష్ (27) దారుణ హత్యకు గురయ్యాడు. రుషి పంచకుల వేది టెక్నాలజీస్ కంపెనీ లో 10రోజుల క్రితం ఉద్యోగంలో చేరాడు. శుక్రవారం కంపెనీ రూమ్ లో రక్తపు మడుగులో పడి ఉన్న రుషిని తోటి ఉద్యోగులు గమనించారు. బేతవోలులో ఉన్న కుటుంబ సభ్యులకు రుషి మరణ వార్తను గుడివాడ 1టౌన్ పోలీసులు తెలియచేసారు. దాంతో మృతుడి కుటుంబ సభ్యులు హుటా హుటిన హర్యానా బయలుదేరారు.

# కొండవీడు కోటలో ప్రేమజంట ఆత్మహత్య

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
- ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృత్యువాత



**చిలకలూరిపేట** యడ్లపాడు మండలం కొండవీడు కోట పరిధిలో అత్యంత విషాదకర ఘటన చోటు చేసుకుంది. ప్రేమించిన యువతికి వేరే వ్యక్తితో వివాహం జరగడం, విడిపోయి ఉండలేమన్న బాధతో ఇద్దరు ప్రేమికులు పురుగుమందు తాగి ప్రాణాలు తీసుకున్నారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం..గుంటూరు స్వర్ణభారత్ నగర్కు చెందిన రసిక మనికంఠ రాజు (20), అంకమ్మ నగర్కు చెందిన ఓ యువతి ప్రేమలో పడ్డారు. గత రెండేళ్లుగా వివాహానికి పెద్దలు అంగీకరించకపోవడంతో యువతికి ఇటీవల మరో వ్యక్తితో పెళ్లి జరిగింది. వివాహం తర్వాత మనస్తాపానికి గురై భర్తతో ఉండలేనని చెప్పి యువతి గుంటూరుకు తిరిగి వచ్చేసింది. ఈ నెల 7వ తేదీన కొండవీడు కోటకు మనికంఠ రాజు, సదరు యువతి వెళ్లారు. అక్కడ వారు 'స్పైకర్' పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా వారిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మనికంఠ రాజు 8వ తేదీ సాయంత్రం మృతి చెందాడు. పరిస్థితి విషమించి 9వ తేదీన యువతి మరణించింది. కొండవీడు కోట వంటి పర్యాటక ప్రాంతంలో జరిగిన ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మృతుల ఇద్దరి తల్లులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ టి శివరామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# స్కూల్ బస్సులు అగ్నికి ఆహుతి



**కమలాపురం** మండల పరిధిలోని కోగటం గ్రామంలో ఊరి బయట నైట్ హాల్ట్ కొరకు పెట్టుకున్న వివిధ స్కూల్, కాలేజ్ లకు చెందిన మూడు వాహనాలు గురువారం అర్ధరాత్రి సమయంలో మంటలు చెలరేగి కాలిపోయాయి.సమాచారం అందుకున్న కమలాపురం పోలీసులు, ఫైర్ సిబ్బంది వెళ్లి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.ఈ ఘటనలో గీతాంజలి హై స్కూల్, ఐడియల్ పబ్లిక్ స్కూల్,. గోపికృష్ణ మాంటెస్సోరి హై స్కూల్ వాహనాలు దగ్ధం అయ్యాయి. మంటలకు గల కారణాలు తెలియరాలేదు.

# రామనపూడిలో అక్రమ చెరువు తవ్వకాలు

గుడివాడ పరిసర ప్రాంతాల్లో అక్రమంగా చెరువుల తవ్వకాలు పెరుగుతున్నాయి. నియమ నిబంధనలు పాటించకుండా లోతైన గుంతలను చెరువులుగా మార్చడం వల్ల ప్రజల ప్రాణాలకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడుతోంది. అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం కారణంగా ఈ సమస్య రోజు రోజుకీ పెరుగుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఇటీవల గన్నవరం ప్రాంతంలో జరిగిన విషాద ఘటన అందరినీ కలచివేసింది. చెరువులో మునిగి ముగ్గురు బాలురు ప్రాణాలు కోల్పోవడం స్థానికంగా తీవ్ర ఆవేదనకు గురిచేసింది. ఈ చెరువు కూడా అక్రమంగా తవ్వబడినదేనని స్పష్టం . సరైన హెచ్చరిక బోర్డులు లేకపోవడం, భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని చెబుతున్నారు... అక్రమార్కుల పై కఠిన చర్యలు తీసుకుంటామని నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నోటిమాటగా ప్రకటించారు.. గుడివాడ రామనపూడి చెరువులో రాత్రి పగలు లేకుండా మట్టిని దోచేస్తుండడంతో "ఇంకా ఎంతమంది బలయ్యాక అధికారులు స్పందిస్తారు?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.స్థానిక ప్రజలు, ప్రజా సంఘాలు కలిసి అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు..

## బ్లాక్ స్పాట్‌లను

# పరిశీలించిన కలెక్టర్, సీపీ

**విజయవాడ** పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ శుక్రవారం ఎన్ హెచ్ 65 పై బ్లాక్ స్పాట్స్ పరిశీలించారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కేతనకొండ గ్రామానికి బస్సు యాత్ర చేరుకుంది.

జిల్లా ప్రభుత్వ అధికారులతో కలిసి కేతనకొండ, ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, వారధి, ఎనికేపాడు 24కే కల్యాణ మండపం వరకు ప్రత్యక్షంగా పరిశీలించి మొత్తం 28 బ్లాక్ స్పాట్స్ (రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు)ను గుర్తించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగు సూచనలు, చర్యలు చేపట్టనున్నారు. ఎన్ హెచ్ 65 పై ఇబ్రహీంపట్నంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.

# ‘తాయ్ కిళవి’ మూవీ రివ్యూ!

ఈ మధ్య కాలంలో అందరి నోళ్లలో నానిన సినిమా ‘తాయ్ కిళవి’. రాధికా శరత్ కుమార్ ప్రధానమైన పాత్రను పోషించిన ఈ సినిమాకి శివకుమార్ మురుగేశన్ దర్శకత్వం వహించాడు. సుధాన్ సుందరంతో పాటు శివ కార్తికేయన్ కూడా ఈ సినిమాకి నిర్మాతగా వ్యవహరించడం విశేషం. కేవలం 10 కోట్లతో నిర్మించిన ఈ సినిమా, 75 కోట్లు రాబట్టడం విశేషం. అలాంటి ఈ సినిమా ‘జియో హాట్ స్టార్’ లో ఈ రోజు నుంచి తమిళంతో పాటు ఇతర భాషలలోను స్ట్రీమింగ్ అవుతోంది. అది కొండవాలులోని ఒక మారుమూల గ్రామం. ఆ విలేజ్ లో పవునుతాయి (రాధికా శరత్ కుమార్) తన కూతురు సురుళి (రేచల్)తో .. మనవుడు రాజుతో కలిసి జీవిస్తూ ఉంటుంది. సురుళి పుట్టింటి దగ్గరే ఉండిపోవడానికి కారణం, మూడు తులాల బంగారం విషయంలో తన భర్త పట్టుబట్టడమే. పవునుతాయికి ముగ్గురు కొడుకులు కూడా ఉంటారు. అయితే ఆస్తి విషయంలో తల్లితో గొడవపడి, నాలుగు సంవత్సరాల క్రితం తమ భార్యలతో ఇల్లొదిలి వెళ్లిపోతారు. పవునుతాయి ఆ ఊళ్లో వడ్డీ వ్యాపారం చేస్తూ ఉంటుంది. ఎవరికీ భయపడకుండా ముక్కుపిండి వడ్డీ వసూలు చేస్తూ ఉంటుంది. అందువలన ఆమె దగ్గర అప్పు తీసుకున్న వాళ్లంతా భయపడిపోతుంటారు. అలాంటి పరిస్థితులలో ఒక రోజున ఆమెకి ‘పక్షవాతం’ వస్తుంది. కాళ్లు .. చేతులు .. మాట పడిపోతాయి. దాంతో ఇకపై తమకి ఆమె వేధింపులు ఉండవని భావించిన ఊళ్లో వాళ్లు, ఆనందంతో ఎగిరి గంతేస్తారు. ఆస్తుల కోసం కొడుకులు – కోడళ్లు మళ్లీ వాలిపోతారు. తల్లి ఎప్పుడు చనిపోతుందా అని ముగ్గురు కొడుకులు ఎదురుచూస్తుంటారు. తనకి రావలసిన మూడు తులాల బంగారం కోసం అల్లుడు కూడా వచ్చేస్తాడు. గోల్డ్ కుమార్ అనే బంగారం షాపు అతను కూడా అక్కడికి వస్తాడు. కొన్ని రోజుల క్రితమే పవునుతాయి తన దగ్గర నుంచి 160 తులాల బంగారం తెచ్చిందని ఆమె ముగ్గురు కొడుకులతో చెబుతారు. అది ఎక్కడ దాచిందనే విషయం తమతో చెప్పడానికే తల్లి ప్రయత్నిస్తుందనే సంగతి అప్పుడే వాళ్లకి అర్థమవుతుంది. అప్పుడు వాళ్లు ఏం చేస్తారు? పర్యవసానంగా ఎలాంటి పరిస్థితులు చోటుచేసుకుంటాయి? అనేది కథ. ఈ ప్రపంచం డబ్బు చుట్టూనే తిరుగుతుంది. కోరికలు తీరుస్తున్నప్పుడే దేవుడికైనా విలువ ఉంటుంది. డబ్బులు ఉన్నప్పుడే మనుషులకు విలువ ఉంటుందనే విషయాన్ని వినోదభరితంగా ఆవిష్కరించిన సినిమా ఇది. మనిషి బ్రతకడానికీ .. ఆ మనిషిని బ్రతికించడానికి కూడా డబ్బే అవసరం. డబ్బులేనివాడిని ఈ సమాజం ఎలాంటి తీర్పు లేకుండానే వదిలేస్తుంది .. వెలి వేస్తుంది. ఆ సమయంలో కుటుంబ సభ్యులు కూడా ఆ సమాజంలో చేరిపోవడమే ఇక్కడి తమాషా. పవునుతాయి నుంచి అప్పు తీసుకున్న వాళ్లంతా ఆమె చనిపోవాలని కోరుకుంటారు. బంగారం ఎక్కడ దాచింది చెప్పేంతవరకూ ఆమె బ్రతికితే చాలని కొడుకులు – కోడళ్లు భావిస్తారు. ఒక మనిషి ప్రాణం డబ్బుతో ముడిపడిపోవడమే ఈ కథ ద్వారా దర్శకుడు చెప్పదలచుకున్న ప్రధానమైన విషయం. డబ్బులేనివారి ప్రాణాలకు విలువలేదనే విషయాన్ని స్పష్టం చేయడమే ఉద్దేశం అనేది అర్థమైపోతుంది. జీవితాన్ని చదివిన ఒక తల్లి .. ఆమె ఆస్తుల కోసం కాచుకుని ఉన్న ముగ్గురు కొడుకులు .. ఈ విషయంలో మాత్రమే వారిని ప్రోత్సహించే భార్యలు .. భార్య కంటే బంగారమే ముఖ్యమని భావించే అల్లుడు .. ఇలాంటి ప్రధానమైన పాత్రలను దర్శకుడు డిజైన్ చేసిన తీరు గొప్పగా అనిపిస్తుంది. ప్రతి సన్నివేశం వాస్తవ పరిస్థితులను కళ్లకు కడుతుంది .. సహజత్వంతో హృదయానికి హత్తుకుంటుంది. పవునుతాయి పాత్రను దర్శకుడు ఆవిష్కరించిన విధానం ఈ సినిమాకి హైలైట్ గా నిలుస్తుంది. ఆమె లుక్ .. బాడీ లాంగ్వేజ్ .. డైలాగ్ డెలివరీ ఈ కథ వెంట చివరివరకూ నడిచేలా చేస్తాయి. మొదటి నుంచి చివరివరకూ కూడా ఈ పాత్రను నడిపించిన తీరు మెప్పిస్తుంది. ఇక ఆమె కొడుకులు .. వారి బలహీనతలు కామెడీ టచ్ ఇస్తూ ఈ కథను వినోదభరితంగా మారుస్తూ ఉంటాయి. రియల్ లొకేషన్స్ ఈ కథకు మరింత సహజత్వాన్ని ఆపాదిస్తాయి. ప్రతి పాత్ర విషయంలో శ్రద్ధ తీసుకోవడం కనిపిస్తుంది. అనవసరమైన పాత్రలు కనిపించవు. కథ ఒక ఫ్లోలో కొనసాగుతూ మన ఊళ్లో మన కళ్లముందు జరుగుతున్న భావన కలిగిస్తుంది. క్లైమాక్స్ ట్విస్ట్ ఈ కథా బలాన్ని మరింత పెంచుతుంది. సంభాషణలు ఆలోచింపజేస్తాయి. వివేక్ విజయ్ కుమార్ కెమెరా పనితనం .. నివాస్ కె ప్రసన్న నేపథ్య సంగీతం .. సాన్ లోకేశ్ ఎడిటింగ్ ఈ సినిమాను నెక్స్ట్ లెవెల్ కి తీసుకుని వెళ్లాయని చెప్పొచ్చు. రోజులు మారిపోతున్నాయి .. బంధాలు మసకబారిపోతున్నాయి.మనుషుల మధ్య డబ్బుకి తప్ప మరి దేనికీ విలువలేకుండా పోతోంది. డబ్బు అవసరమే .. డబ్బుతోనే విలువ పెరుగుతుందనే మాట కూడా నిజమే. అయితే ఆ డబ్బును కష్టపడి సంపాదించుకోవాలి. అంతేగానీ కన్నవాళ్లు పోతే వచ్చే డబ్బు కోసం ఎదురుచూడకూడదు అనే సందేశాన్ని అందించిన సినిమా ఇది. వినోదాన్ని జోడించి అందించిన ఈ సినిమాను కుటుంబ సభ్యులందరితో కలిసి చూడవలసిందే.




## బాక్సాఫీస్ వద్ద
# ‘ధురంధర్ 2’ చరిత్ర
### హిందీలోనే రూ.1000 కోట్లు కొల్లగొట్టిన తొలి చిత్రం!



బాలీవుడ్ చిత్ర పరిశ్రమ సరికొత్త చరిత్ర సృష్టించింది. స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా నటించిన ‘ధురంధర్ 2’ బాక్సాఫీస్ వద్ద అసాధారణ విజయాన్ని నమోదు చేసింది. కేవలం హిందీ వెర్షన్‌లోనే రూ.1,000 కోట్ల నెట్ వసూళ్లు సాధించిన తొలి భారతీయ చిత్రంగా నిలిచి ఆల్ టైమ్ రికార్డు నెలకొల్పింది. ఆదిత్య ధర్ దర్శకత్వం వహించిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్, విడుదలైన 21 రోజుల్లోనే రూ.1,041 కోట్ల నికర వసూళ్లను రాబట్టి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం ఇప్పటికే రూ.1,665 కోట్ల గ్రాస్ వసూళ్ల మార్కును దాటి దూసుకుపోతోంది. గతంలో ‘బాహుబలి 2’, ‘పుష్ప 2’ వంటి పాన్-ఇండియా చిత్రాలు అన్ని భాషల్లో కలిపి భారీ వసూళ్లు సాధించాయి. కానీ, ఒకే భాషలో, అదీ కేవలం హిందీలోనే వెయ్యి కోట్ల నెట్ కలెక్షన్లు సాధించడం ‘ధురంధర్ 2’కే సాధ్యమైంది. 2025లో బ్లాక్‌బస్టర్ హిట్టయిన ‘ధురంధర్’కు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రంపై ముందు నుంచే భారీ అంచనాలున్నాయి. కథలోని పట్టు, ఉత్కంఠభరితమైన యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను థియేటర్లకు రప్పించాయి. రణ్‌వీర్ సింగ్ తన కెరీర్‌లోనే అత్యుత్తమ నటన కనబరచగా, సంజయ్ దత్, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్ వంటి స్టార్ల నటన సినిమా స్థాయిని మరింత పెంచింది. దీంతో బాలీవుడ్‌లో ఈ చిత్రం ఓ చారిత్రక మైలురాయిగా నిలిచిపోయింది.



## అమాయకత్వంలోనే .
# అందం

“ఉప్పెన’ తర్వాత నేను పూర్తిస్థాయి ప్రేమకథలో నటించలేదు. ఈ సినిమా ఆ లోటుని తీర్చింది. ఈ ఫ్యూచరిస్టిక్ కాన్సెప్ట్ ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది’ అని చెప్పింది కృతిశెట్టి. ఆమె ప్రదీప్ రంగనాథన్ సరసన నటించిన ‘లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ’ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకొస్తున్నది. విఘ్నేశ్‌శివన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని నయనతార నిర్మించారు. ఈ సందర్భంగా గురువారం కృతిశెట్టి విలేకరులతో ముచ్చటించింది. ఇది 2040లో జరిగే కథ అని, ఈ ఫ్యూచరిస్టిక్ కాన్సెప్ట్ ప్రేక్షకులకు కొత్త అనుభూతినిస్తుందని చెప్పింది. ‘ఈ తరంలో డబ్బులు లేకపోయినా ఫర్వాలేదు. కానీ ఫోన్ లేకుండా ఉండటం చాలా కష్టం. అలాంటి మనస్తత్వం కలిగిన అమ్మాయి పాత్రను పోషించాను. భవిష్యత్తులో ప్రేమ కూడా ఇన్సూరెన్స్‌లో భాగం కావొచ్చు. ఈ సినిమాలో ఆ కాన్సెప్ట్ ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది’ అని చెప్పింది. ప్రేమ విషయంలో తాను మాత్రం సంప్రదాయ భావాల్ని ఇష్టపడతానని, ‘సీతారామం’ ‘96’ వంటి ప్రేమకథలు తనకు ఫేవరేట్ అని, ప్రేమ తాలూకు అమాయకత్వంలోనే ఓ అందం ఉంటుందని, ఈ తరం ప్రేమకు తాను ఏమాత్రం కనెక్ట్ కాలేనని కృతిశెట్టి చెప్పింది.

## లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ
# మార్నింగ్ షోస్ రద్దు
### - ఫస్ట్ షో ఎప్పుడు వేయనున్నారు..!



కోలీవుడ్ యువ నటుడు ప్రదీప్ రంగనాథన్, కృతి శెట్టి జంటగా నటించిన ప్రేమకథా చిత్రం ‘లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ’ విడుదల రోజే అనుకోని సమస్యలను ఎదుర్కొంది. శుక్రవారం ఉదయం ప్రదర్శనలు ప్రారంభం కావాల్సి ఉండగా, ఒక్కసారిగా పలు నగరాల్లో ప్రదర్శనలు రద్దవడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. ఈ చిత్రం తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి విడుదల కావాల్సి ఉండగా, రెండు ప్రాంతాల్లోనూ ఉదయం ప్రదర్శనలు ఆగిపోయాయి. ముఖ్యంగా ఉదయం 8 గంటలకు ప్రదర్శన మొదలవ్వాల్సి ఉండగా, అది జరగకపోవడంతో థియేటర్లకు వెళ్లిన ప్రేక్షకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమస్యకు ప్రధాన కారణం చిత్ర ప్రదర్శనకు అవసరమైన డిజిటల్ అనుమతి సందేశం ఆలస్యంగా చేరడమేనని సమాచారం. కొన్ని వర్గాలు ఆర్థిక కారణాల వల్ల ఈ ఆలస్యం జరిగిందని ప్రచారం చేసినప్పటికీ, దీనిపై అధికారిక స్పష్టత రాలేదు. అయితే ఉదయం 10 గంటల తర్వాత పరిస్థితి సాధారణమైంది. చెన్నైతో పాటు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. దీంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ఎలాంటి అపోహలు నమ్మవద్దని, ప్రదర్శనలు జరుగుతున్నాయని సామాజిక మాధ్యమాల్లో పలువురు పేర్కొన్నారు. ఈ చిత్రానికి నయనతార భర్త విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించారు. ప్రముఖ నటి నయనతారతో కలిసి ఆయన నిర్మాణ బాధ్యతలు కూడా చేపట్టారు. ఈ చిత్రంలో ఎస్‌జే సూర్య, యోగి బాబు, సీమన్, గౌరీ జీ కిషన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా కథ భవిష్యత్ నేపథ్యంలో రూపొందింది. 2040 సంవత్సరంలో ప్రేమ, సంబంధాలు, జీవన విధానం అన్నీ సాంకేతిక ఆధారంగా మారిన పరిస్థితిని ఈ చిత్రం ప్రతిబింబిస్తుంది. మనుషుల కంటే యంత్రాలపై నమ్మకం పెరిగిన కాలంలో, ఎవరు పెళ్లి చేసుకోవాలో కూడా యాప్‌లు నిర్ణయించే పరిస్థితి ఏర్పడితే ఏమవుతుంది అనే అంశాన్ని ప్రధానంగా చూపించారు. కొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో చూడాలి. మొత్తానికి విడుదల రోజే ఇబ్బందులు ఎదుర్కొన్న ‘లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ’ చిత్రం తిరిగి ప్రదర్శనలు ప్రారంభమవడంతో పరిస్థితి సర్దుకుంది. ఇప్పుడు ఈ సినిమా ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన అందుకుంటుందో అన్నది ఆసక్తికరంగా మారింది.

## వరుణ్ తేజ్
# ‘కొరియన్ కనకరాజు’




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా, దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కిస్తున్న కొత్త చిత్రం ‘కొరియన్ కనకరాజు’. హారర్–కామెడీ జానర్‌లో వస్తున్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్లను చిత్ర యూనిట్ ప్రారంభించింది. ఇందులో భాగంగా ‘కమ్సాహంనిదా’ అనే మొదటి పాట ప్రోమోను తాజాగా విడుదల చేసింది. సిద్ శ్రీరామ్ ఆలపించిన ఈ పూర్తి పాటను రేపు రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రోమోను సంగీత దర్శకుడు తమన్, వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ మధ్య సరదా సంభాషణతో ఆసక్తికరంగా కట్ చేశారు. ఇక, ఈ సినిమాలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ప్రముఖ కమెడియన్ సత్య కీలక పాత్రలో కనిపించనున్నారు. భారతీయ యువకుడు కనకరాజుకు, కొరియన్ సంస్కృతికి మధ్య ఉండే సంబంధాన్ని తనదైన కామెడీ శైలిలో మేర్లపాక గాంధీ చూపించబోతున్నారు. ఇప్పటికే మెజారిటీ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, చివరి షెడ్యూల్‌ను దక్షిణ కొరియాలోని అందమైన లొకేషన్లలో చిత్రీకరించనుంది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై వంశీ, ప్రమోద్, విక్రమ్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వరుస పరాజయాల తర్వాత వస్తున్న ఈ విభిన్నమైన కథతో వరుణ్ తేజ్ తప్పక విజయం సాధిస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. ఈ సినిమాకు మనోజ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ఈ వేసవిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## ‘జన నాయగన్’ సీన్స్ లీక్‌పై
# చిరంజీవి స్పందన

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ నటించిన ‘జన నాయగన్’ సినిమాకు లీకుల బెడద ఎదురైంది. ఈ చిత్రానికి సంబంధించిన కొన్ని కీలక సన్నివేశాలు సోషల్ మీడియాలో లీక్ కావడంపై టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ చేశారు. “నమ్మకం, ఎంతో మంది సమష్టి కృషి, కలల మీద సినిమా నిర్మాణం ఆధారపడి ఉంటుంది. ‘జన నాయగన్’ లీక్ కావడం నన్ను ఎంతగానో ఆందోళనకు గురిచేసింది. ఇలాంటి ఘటనలు చిత్ర పరిశ్రమలోని మనందరినీ ప్రభావితం చేస్తాయి. మన సృజనాత్మకతను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తు చేస్తాయి” అని చిరంజీవి తన పోస్టులో పేర్కొన్నారు. ఈ నష్టాన్ని అరికట్టడంలో, దోషులను శిక్షించడంలో చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్‌కు తాము అండగా ఉంటామని చిరంజీవి స్పష్టం చేశారు. సినిమాను గౌరవించుకోవడానికి, పరిరక్షించుకోవడానికి మనమందరం మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. “పైరసీని చంపేద్దాం.. సినిమాను బతికిద్దాం” అంటూ తన పోస్టును ముగించారు.



Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com